ప్రజాశక్తి

శనివారం 25 మే 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

ఇసుక ధరలకు రెక్కలు

టన్ను ధర రూ. 550 నుంచి రూ. వెయ్యికి పెంపు

40 టన్నుల లారీ ఇసుకపై రూ.18 వేలు అదనపు భారం

నిర్మాణదారులపై రోజుకు రూ. 4.50 లక్షల భారం

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

ఇసుక ధరలను నియంత్రించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు మిన్నకుండిపోయింది. దీంతో ఇసుక ధరలకు అమాంతంగా రెక్కలు వచ్చాయి. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మార్కెట్‌లో అమ్ముతున్న దానికి పొంతన లేకుండా పోయింది. రెట్టింపు చెల్లించి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిన్న, మధ్య తరగతి వర్గాల ప్రజలు ఇసుక ధరలకు దడిచి నిర్మాణ పనులను వాయిదా వేసుకుంటున్నారు.

గుడివాడ సమీపంలో ఓ ప్రైవేటు స్థలంలో డంప్ చేసి ఉంచిన ఇసుక

రోజుకు రూ.4.50 లక్షలు భారం

టన్ను ఇసుకకు ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.375. కృష్ణా నదీ పాయల నుంచి మచిలీపట్నం, గుడివాడ తదితర ప్రాంతాలకు చేరడానికి రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు రూ. 550 వ్యయం అయ్యేది. పది రోజుల్లోనే టన్ను ఇసుక ధర మరో రూ. 450 పెరిగింది. మచిలీపట్నం, గుడివాడ ప్రాంతాలకు టన్ను ఇసుక రావాణా ఛార్జీలతో కలిపి రూ. 1,000 వసూలు చేస్తున్నారు. పది రోజుల క్రితం రూ. 22 వేలకు కొనుగోలు చేసిన 40 టన్నుల లారీ ఇసుకకు ఇప్పుడు మరో రూ. 18 వేలు అదనంగా చెల్లించాల్సి వస్తోంది. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నిర్మాణ రంగానికి రోజుకు 1000 టన్నులు ఇసుక అవసరం. పెరిగిన ధరల ప్రకారం భవన నిర్మాణ దారులు ఇసుక కొనుగోలుకే రోజుకు రూ. 4 లక్షల 50 వేలు అదనంగా వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

నిర్మాణాలు వాయిదా

ప్రభుత్వం ఇచ్చిన కాలనీల్లో ఎక్కువ మంది వేసవి సీజన్‌లో గృహ నిర్మాణాలను మొదలెట్టారు. సెంటు, సెంటున్నరలో ఎక్కువగా 361 చదరపు (మిగతా 2లో)

చివరి మజిలీ... చింతలెన్నో!

- అధ్వానంగా కృష్ణలంక స్వర్గపురి
- నిర్వహణ అస్తవ్యస్తం
- కనీస సదుపాయాలు కరువు
- హద్దుమీరుతున్న బ్రోకర్ల దందా
- పెరుగుతున్న ఆక్రమణలు
- పట్టించుకోని నగరపాలక సంస్థ

ప్రజాశక్తి-విజయవాడ

మనిషి చివరి మజిలీ అయిన స్వర్గపురి నిర్వహణ అస్తవ్యస్తంగా తయారయింది. దీనిని పర్యవేక్షించాల్సిన విజయవాడ నగరపాలక సంస్థ పూర్తిగా విస్మరించింది. ఒక్క ముక్కలో చెప్పాలంటే దిక్కూమొక్కు లేకుండా పోయింది. దీని చుట్టుపక్కల అంతా దందా నడుస్తుంది. ఇక్కడకొచ్చే వారి సెంట్‌మెంట్‌ను, వారి బలహీనతలను ఆసరా చేసుకొని...అందిన కాడికి దండుకోవడమే పనిగా తయారయింది. ఇదేమని అడిగే నాథుడు లేకపోవడంతో రోజు రోజుకు బ్రోకర్ల ఆగడాలు పెచ్చుమీరిపోతున్నాయి. మృతదేహాన్ని ఇంటి నుంచి స్వర్గపురికి తీసుకొచ్చి దహన సంస్కార క్రతువును పూర్తి చేసేంత వరకు అవసరమయ్యే వాహనం, పూలు, పూలదండలు, కుంకమ, ఆకులు, తెల్లగుడ్డ, కట్టెలు, ఇతర సామాగ్రి, ఇలా పాడె సామానుతో పాటు దానిని మోసేందుకు కూలీలు అన్ని రకాలుగా బ్రోకర్లే రేట్లు ఫిక్స్ చేసి దండుకుంటున్నారు. స్వర్గపురి చుట్టూ ఒక రకమైన సిండికేట్ నడుస్తుంది. ఇక్కడా కూడా పెద్ద ఎత్తున రాజకీయం, ఆర్థిక, అంగ బలం నడుస్తుంది. ఎటువంటి బంధుగణం లేక, ఒక వేళా ఉన్నా కానీ సమయానికి అందుబాటులో లేకపోవడం, సెంట్‌మెంట్‌తో ఎవరూ ముందుకు రాని పరిస్థితులను అనుకూలంగా చేసుకొని "అంత్యక్రియలు పూర్తి చేయాలంటే" రూ. 15 వేల నుంచి 20-25 వేల వరకు ఖర్చు అవుతుందని డిమాండ్ చేస్తూ వసూలు చేస్తున్నారని పలువురు బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాగా డబ్బున్న వారింట్లో చనిపోయారని తెలిస్తే... బ్రోకరేజి నడిపే వారికి డబ్బే...డబ్బు అన్నట్లుగా ఇక్కడ "దందాకు" అడ్డూ అదుపు లేకుండా పోయి హద్దు మీరిపోతోంది. ఇటువంటి నేపథ్యంలో గత కోవిడ్ కాలంలో అనేక మంది బ్రోకర్లు...కాంట్రాక్ట్ పద్ధతిలో అంత్యక్రియలు నడిపి...భారీ మొత్తంలో సొమ్ము చేసుకున్న పరిస్థితి స్వర్గపురిలో నడుస్తున్న దందా తీరుపై నేటికీ చర్చ లేకపోలేదు. ప్రస్తుతం మండుతున్న ఎండలకు మృతుల సంఖ్య పెరుగుతుంది. బ్రోకర్లు భారీ మొత్తంలో వసూలు చేస్తున్నారు. విఎంసి వారు పట్టించుకోకుండా... దీని నిర్వహణను ప్రయివేటు వారికి అప్పగించినట్లుగా ఇక్కడ వ్యవహారాలు నడుస్తున్నాయి. దహన సంస్కారాలు ఉచిత స్థానంలో...డబ్బు ఉంటేనే ఆ కార్యక్రమం నడిచేదన్నట్లుగా తయారయింది. ఇంట్లో మనిషి చనిపోయి ఎంతో బాధలో మృతదేహంతో ఇక్కడకొస్తే వేలాది రూపాయలు వదిలించుకోక తప్పడం లేదు. ఎంతో పురాతనమైన ఈ స్మశానానికి దాదాపుగా సగ బాగం విజయవాడ ప్రజలు ఇక్కడకు మృతదేహాలను తీసుకొస్తూ...దహన సంస్కారాలు ముగిస్తుంటారు. అయితే ఇక్కడ వసతులు ఏమో కానీ...అడుగడుగునా డబ్బు దండుకోవడమే అన్నట్లుగా తయారయింది.

కనీస సదుపాయాలు మృగ్యం

మృతదేహంతో ఇక్కడకొచ్చే వారికి కనీస సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంచినీరు, మరుగుదొడ్డి, విశ్రాంతికి, దహన సంస్కారాలకు సరిపోనన్నిషెడ్లు, అనువైన వాతావరణం ఇక్కడ మచ్చుకైనా కనిపించవు. అవస్థలు పడుతూ దహన సంస్కారాలు పూర్తి చేయాల్సి వస్తోంది. మంచినీటికి, మరుగుదొడ్డికి తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇటువంటి పరిస్థితి ఏళ్ల తరబడి నడుస్తున్నా నగరపాలక సంస్థ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు లేకపోలేదు. సదుపాయాల ఏర్పాటుకు, వాటి నిర్వహణకు రూపాయి కూడా విఎంసి నిధులు కేటాయింపులు చేయడం లేదని తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రయివేటు దాతల సాహాయమే ఇక్కడ దిక్కుఅన్నట్లుగా తయారయింది.

పొగతో ఇబ్బందులు

దహన సంస్కార సమయములో విద్యుత్ క్రిమిటోరియం నుంచి వెలువడుతున్న దుర్వాసన, పొగ, దుమ్మూ, ధూళి (మిగతా 2లో)

కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

31 నాటికి కౌంటింగ్ కేంద్రాలు సిద్ధం

- విధుల్లో వెయ్యి మందికి పైగా అధికారులు, సిబ్బంది
- సూక్ష్మ పరిశీలన, సిసి కెమెరాల నిఘా నడుమ ఓట్ల లెక్కింపు
- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు, సిపి రామకృష్ణ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

ఈ నెల 13న జరిగిన ఎన్నికలకు సంబంధించి జూన్ 4న ఓట్ల లెక్కింపు నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రాలను ఈ నెల 31వ తేదీ నాటికి సిద్ధం చేయనున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, పోలీస్ కమిషనర్ పీహెచ్‌డీ రామకృష్ణ తెలిపారు. జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులతో కలిసి ఇబ్రహీంపట్నం, జూపూడిలోని నోవా, నిమ్రా కళాశాలల్లో కౌంటింగ్ ప్రక్రియ చేపట్టేందుకు చేస్తున్న ఏర్పాట్లను శుక్రవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పనులను మరింత వేగవంతం చేసి ఈ నెల 31 నాటికి కౌంటింగ్ కేంద్రాల్లో వంద శాతం పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా కౌంటింగ్ కేంద్రాల్లో అన్ని వసతులతో ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. వెయ్యి మందికి పైగా కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు, ఇతర సిబ్బంది కౌంటింగ్ విధుల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, సూక్ష్మ పరిశీలన, సీసీ కెమెరాల నిఘా నడుమ ప్రక్రియను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఫలితాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా ద్వారా అందించేందుకు వీలుగా హైస్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యం, ఎల్ఈడీ టీవీలతో మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రౌండ్ల వారీగా ఫలితాలను మీడియాకు (మిగతా 2లో)

కౌంటింగ్‌కు సహకరించాలి

రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ: రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధుల సహకారంతో ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఎన్‌టిఆర్ జిల్లాలో పోలింగ్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, ఇదే స్ఫూర్తిని కొనసాగించి సరైన సహకారమందించి కౌంటింగ్ ప్రక్రియను విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు కోరారు. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు శుక్రవారం రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులతో కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఇబ్రహీంపట్నం, జూపూడిలోని నోవా, నిమ్రా కళాశాలల్లో నిర్వహించనున్న కౌంటింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈవీఎంలో నమోదైన ఓట్లతో పాటు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించే విధానంలో వివిధ దశలను క్షుణ్ణంగా వివరించారు. కౌంటింగ్ ఏజెంట్ల నియామకానికి సంబంధించి అర్హతలు, కౌంటింగ్ హాల్‌లో ప్రవర్తనా నియమావళి, గోప్యతా నిర్వహణ, కౌంటింగ్ హాలు లే అవుట్ తదితరాలతోపాటు వివిధ ఫారాల సమాచారాన్ని వివరించారు. అభ్యర్థులు 18 ఏళ్ల, ఆపై ఉన్నవారిని కౌంటింగ్ ఏజెంట్‌గా నియమించుకోవాలన్నారు. అభ్యర్థి కౌంటింగ్ టేబుళ్ల సంఖ్య ఆధారంగా ఏజెంట్లను నియమించుకోవచ్చన్నారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని.. అందువల్ల ఏడు గంటలకల్లా కౌంటింగ్ ఏజెంట్లు హాజరై ఉండాలన్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 1,792 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ఓట్ల లెక్కింపునకు ఒక్కో నియోజకవర్గానికి 14 టేబుళ్ల చొప్పున ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని.. ఒకవేళ ఎవరైనా తీసుకొస్తే వాటిని భద్రపరచడం కోసం నియోజకవర్గాల వారీగా ప్రత్యేక కలెక్షన్ పాయింట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ ఏజెంట్ నియామకపత్రాన్ని, గుర్తింపు కార్డును రిటర్నింగ్ అధికారికి చూపించిన తర్వాత కౌంటింగ్ హాల్‌లోకి అనుమతించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ హాల్‌లో కచ్చితమైన క్రమశిక్షణ పాటిస్తూ రిటర్నింగ్ అధికారికి సహకరించాలన్నారు. రౌండ్ల వారీగా ఫలితాలు తెలియజేసేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా కౌంటింగ్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో పటిష్ట భద్రత మధ్య నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులు, అధికారులు, సిబ్బంది తదితరులకు అల్పాహారం, భోజనం, తాగునీరు వంటి సదుపాయాలు కల్పించడం జరుగుతుందని.. ఎన్నికల ప్రక్రియలో ఓట్ల లెక్కింపు అనేది ఓ కీలక ఘట్టమని.. ఈ దశను విజయవంతంగా నిర్వహించడంలో అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహాయసహకారాలు అందించాలని కలెక్టర్ డిల్లీరావు కోరారు. సమావేశంలో అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి శ్రీనివాసరావు, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ డిల్లీరావు

మొదటిపేజీ తరువాయి

ఇసుక ధరలకు రెక్కలు

అడుగుల గృహాలను నిర్మించుకుంటున్నారు. ఒక్కో ఇంటికి 55 టన్నుల ఇసుక అవసరం అవుతోంది. పెరిగిన ధరల ప్రకారం కాలనీలో ఇంటి నిర్మాణంపైన 24,750 అదనపు భారం పడుతోంది. దీంతో పలువురు పేదలు కాలనీల్లో గృహ నిర్మాణాలను వాయిదా వేసుకున్నారు.

పర్యవేక్షణ ఏదీ?

ఇసుక అక్రమ తవ్వకాలపై ఇటీవల న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే వాల్టా చట్ట నిబంధనలకు విరుద్ధంగా నదీగర్భంలోని పాయల్లో భారీ ఎస్కలేటర్‌లతో ఇసుక తవ్వి వాహనాల్లో రవాణా చేయడాన్ని నిలిపివేశారు. దీంతో సరఫరా సంస్థ డంపింగ్ యార్డుల్లో, ఇసుక మాఫియా తమ స్వంత స్థలాల్లో నిల్వ ఉంచిన ఇసుకను భవన నిర్మాణ దారులు ప్రయివేటుగా కొనుగోలు చేయాల్సి వస్తోంది. దీన్ని వ్యాపారులు తమకు అనుగుణంగా మలుచుకున్నారు. ఇసుక ధరలు పెంచి నిర్మాణదారులను లూటీ చేస్తున్నారు. ప్రకృతి సిద్ధంగా నదీగర్భంలో ఉండే ఇసుక వ్యాపారులకు కాసులు కురిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే ధరల నియంత్రణపై మైనింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

ఇసుక ధరలను అదుపులో ఉంచాలి

కె.వి గోపాలరావు, ఎపి భవన నిర్మాణ కార్మిక సంఘం కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి

ఇసుక ధరలు రోజుకో రకంగా పెంచేస్తున్నారు. పది రోజుల్లోనే రెట్టింపు అయింది. భవన నిర్మాణాలపై ప్రభావం పడే పరిస్థితి ఏర్పడింది. కార్మికులకు పనులు తగ్గిపోతాయి. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి ఇసుక ధరలను అదుపులో పెట్టాలి.

31 నాటికి కౌంటింగ్ కేంద్రాలు సిద్ధం

అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేనందున నియోజకవర్గాల వారీగా మొబైల్ ఫోన్లను భద్రపరిచేందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి ఓట్ల లెక్కింపు కేంద్రాలకు ఈవీఎంలను తీసుకెళ్లేందుకు, సిబ్బంది, అధికారులకు ఒకవైపు, అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లకు మరోవైపు వేర్వేరు మార్గాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అదే విధంగా పోస్టల్ బ్యాలెట్లను లెక్కించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. సిపి రామకృష్ణ మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతా విధానాన్ని అమలు చేస్తామన్నారు. పాస్‌లు, గుర్తింపు కార్డులు కలిగిన వారిని మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు టి.హరికృష్ణ, కె.చక్రవర్తి, డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, విజయవాడ తూర్పు ఆర్‌వో బీహెచ్ భవానీ శంకర్, తిరువూరు ఆర్‌వో కె.మాధవి, నందిగామ ఆర్‌వో ఎ.రవీంద్రరావు, విజయవాడ పశ్చిమ ఆర్‌వో ఇ.కిరణ్మయి, జగ్గయ్యపేట ఆర్‌వో జి.వెంకటేశ్వర్లు, డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీపీఆర్‌వో ఎస్‌వీ మోహనరావు పాల్గొన్నారు.

చివరి మజిలీ... చింతలెన్నో!

గాలి ద్వారా వ్యాపిస్తూ స్వర్గపురితో పాటు దీని చుట్టూతా ఉండే గృహాలను చుట్టుముడుతూ దుర్వాసనకు ప్రజలు పలు రకాల జబ్బులకు గురిఅవుతున్నారు. శ్వాసకోశ వ్యాధులు, ఉబ్బసం, దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రస్తుతం జరిగిన ఈఎన్నికల సమయంలో అటు వైసిపి, ఇటు టిడిపి అభ్యర్థుల నుంచి స్వర్గపురి అభివృద్ధి, బ్రోకర్ల దందా గురించి ఊసే ఎత్తకపోవడం పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఓట్లు అయితే కావాలి కానీ స్వర్గపురి గురించి, దాని చుట్టూతా ఉంటున్న వారి ఆరోగ్య పరిస్థితులు పట్టించుకోరనే విమర్శలు లేకపోలేదు. దహన సంస్కారాలు నిత్యం జరుగుతూ దట్టమైన పొగ వస్తున్నందున దాని బారిన పడి ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై సిపిఎం, ప్రజాసంఘాలు, పలు సార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది. క్రిమిటోరియం నుంచి వెలువడే పొగ, దుమ్ము, ధూళి నివారణకు శాశ్విత ప్రాతిపదికన పటిష్టమైన సాంకేతికపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

పెరుగుతున్న ఆక్రమణలు

స్వర్గపురి రహదారి ఆక్రమణలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ఎన్‌హెచ్ 65 ప్రధాన జాతీయ రహదారి నుంచి స్వర్గపురికి చేరుకోవాలంటే ఇబ్బందులు తప్పడం లేదు. మృతదేహంతో చివరి మజిలీ వాహనాలు ఇక్కడకు చేరుకోవాలంటే పెరుగుతున్న ఆక్రమణల మధ్య కష్టంగా ఉంది.అక్కడక్కడ రోడ్డు మధ్యలో ఉన్న పెద్ద చెట్లను ఆసరా చేసుకొని...అక్కడి వరకు పలు నిర్మాణాలు క్రమంగా పెరుగుతున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులను, అధికారులను పలు రూపాల్లో ప్రసన్నం చేసుకుంటూ ఇష్టారాజ్యంగా పలు నిర్మాణాలను పూర్తి చేసి, పెద్ద ఎత్తున అద్దెలకు ఇచ్చేస్తున్నారు. రాత్రికి రాత్రులే నిర్మాణాలను పూర్తి చేస్తున్నారు. అయినా అధికారులను పట్టించుకోవడం లేదనే విమర్శ ఉన్నప్పటికీ తమకు సంబంధం లేదనే రీతిలో వారు వ్యవహరిస్తున్నారు. ఒక వైపున బారులు తీరి వాహనాలు, మరొక వైపున పెరుగుతున్న నిర్మాణాలతో స్వర్గపురి రహదారి క్రమంగా కుదించుకుపోతూ దాని ఆకారమే మారిపోతోంది.

ప్రహరీగోడ ఎప్పటికో...

సచివాలయం వైపున నిర్మిస్తున్న స్వర్గపురి వాల్ నిర్మాణం ఎప్పటికీ పూర్తి అవుతుందోననే చర్చ లేకపోలేదు. దీన్ని కాంట్రాక్ట్ తీసుకున్న వారు నెలలు తరబడి నిర్మిస్తూనే ఉన్నారు. దీంతో స్వర్గపురికి ఒక వైపున ఎటువంటి గోడ నిర్మాణం పూర్తికాక కుక్కలు, పందులు, ఆవులు, ఇతర జంతువులు, మరీ ముఖ్యంగా మందుబాబులు, గంజాయి గాళ్లు యధేచ్చగా లోపల వెళ్లి సంచరించడానికి వీలుగా ఉంది. ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన గోడ నిర్మాణాన్ని పూర్తి చేయాల్సి ఉంది.

బుచ్చిబాబు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-విజయవాడ: వైసిపి రాష్ట్ర నాయకులు కడియాల బుచ్చిబాబు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పలువురు వైసిపి నాయకులు, కార్పొరేటర్లు బుచ్చిబాబు శాలువా కప్పి, పూలమాలలో సత్కరించారు. నగర డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ, మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు, కృష్ణలంక 22వ డివిజన్ కార్పొరేటర్ తాటిపర్తి కొండారెడ్డి, పార్టీ నాయకులు శ్రీనివాసరెడ్డి తదితరులు బుచ్చిబాబుకు శాలువా కప్పి, గజమాలతో సత్కరించి, కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 15, 22 డివిజన్ల పరిధిలోని పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింట్ అయిన **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్. మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బలపోగు జఫరున్, S/o. సురేష్ బాబు, వయస్సు :** 39సం॥లు, **నివాసం :** డోరు నెం. 8-201/1, సి.యమ్.రోడ్డు, నందిగామ పట్టణం, నందిగామ మండలం, యన్.టి.ఆర్.జిల్లా, ఆంధ్రప్రదేశ్ గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింది చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : యన్.టి.ఆర్.జిల్లా, నందిగామ సబ్ రిజిస్ట్రారు యిలాకా, నందిగామ మండలం, నందిగామ నగర పంచాయితీ ఏరియాలోని, నందిగామ పట్టణం తాలూకు ఆర్.యస్.నెం. 662/2రులో నాకు హక్కుగల చ॥గ॥ 100లుకు, **డాక్యుమెంట్ నెం.: 11410/2024** గల ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు : తూర్పు :** నా తాలూకు స్థలం, **దక్షిణం :** నా తాలుకు ఇల్లు, **పడమర :** కమతం భద్రారెడ్డి గారి ఆస్తి, **ఉత్తరం :** రోడ్డు.

జి. హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : **9848022542**

దస్తావేజు పోయింది

ఎన్.టి.ఆర్.జిల్లా, తిరువూరు మండలం, తిరువూరు కాపురస్తులు ఊటుకూరు గోపాలరావు గారి కుమారుడు ఊటుకూరు హనుమంతరావు అను నేను ఈదిగువ సంగతులు యదార్ధములని ప్రమాణము మీద తెలియ చేయుచున్నాను. నాతల్లి గారు అయిన ఊటుకూరు లక్ష్మీదేవి గారి పేరుతో రాజుపేట రెవిన్యూ గ్రామములో ఆర్.యస్.నెం.126/7 దాఖలా య. 0.11 1/4 సెంట్ల నివేశన స్థలము వున్నది. నాతల్లి గారు 06-01-1982 వ తేదీన తిరువూరు కాపురస్తులు కడియాల బసవయ్య గారి వల్ల వ్రాయించుకోబడి తిరువూరు స.రి.ఆలో 1వ పుస్తకము ద.నెం. 11/1982 రు గా రిజిష్టీకాబడిన విక్రయ దస్తావేజురీత్యా మాతల్లి గారికి సంక్రమించి యున్నది. ఇట్లుండగా మాతల్లి గారు మరణించి యున్నారు. ఇట్లుండగా సదరు దస్తావేజును నేను తిరువూరులో ఫోటోస్టాట్ తీయించే నిమిత్తము ది. 15-05-2024 వ తేదీన తీసుకుని వెళ్ళుచుండగా మార్గమధ్యలో సదరు దస్తావేజు ఎచ్చటనో పోయినది. నేను చుట్టు ప్రక్కల విచారించిననూ సదరు దస్తావేజు అచూకీ తెలియరా లేదు. సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈ కింది ఫోన్ నెంబర్ కు తెలియజే యగలరు.

ఊటుకూరు హనుమంతరావు
సెల్. నెం. **9704976087**

IN THE HON'BLE COURT OF THE SPECIAL MAGISTRATE AT: VISAKHAPATNAM
Between: C.C.No.78/2019

Durgasi Srihari Rao ...Complainant
And
Koti Rambabu ...Accused

PROCLAMATION
UNDER SECTION 82 OF CR.P.C.

Whereas the complaint has been made before the Honourable Court by the complainant against the Accused under section 138 NI Act and upon being satisfied that the accused are intentionally concealing themselves so that warrant cannot be executed against Accused, thereby the Honourable Court is pleased to issue this Proclamation hereby calling upon the accused viz., Koti Rambabu, s/o Muni Raju, R/at D.No.2-11-6, Jangamgudem (V), Nuzividu (M), Krishna District, Andhra Pradesh, requiring them i.e. the Accused to appear before the Honourable Court to answer the said complaint on the 10th day of June, 2024.

(By order of the Court)

Purrey Apparao, Advocate, Near Judge court, Visakahaptnam, Andhra Pradesh.

IN THE HON'BLE COURT OF THE SPECIAL MAGISTRATE AT: VISAKHAPATNAM
Between: C.C.No.79/2019

Durgasi Srihari Rao ...Complainant
And
Koti Rambabu ...Accused

PROCLAMATION
UNDER SECTION 82 OF CR.P.C.

Whereas the complaint has been made before the Honourable Court by the complainant against the Accused under section 138 NI Act and upon being satisfied that the accused are intentionally concealing themselves so that warrant cannot be executed against Accused, thereby the Honourable Court is pleased to issue this Proclamation hereby calling upon the accused viz., Koti Rambabu, s/o Muni Raju, R/at D.No.2-11-6, Jangamgudem (V), Nuzividu (M), Krishna District, Andhra Pradesh, requiring them i.e. the Accused to appear before the Honourable Court to answer the said complaint on the 7th day of June, 2024.

(By order of the Court)

Purrey Apparao, Advocate, Near Judge court, Visakahaptnam, Andhra Pradesh.

IN THE COURT OF HON'BLE VII ADDL. METROPOLITAN MAGISTRATE CUM JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT AT: HAYATHNAGAR
O.S.No. 297 OF 2020

Between :
Kandala Goverdhan Reddy ...Plaintiff
AND
Dasa Prabhakar & 2 others ...Defendants

To
1. Yelamanchali Laxmi W/o. Prasad Rao, Aged about 52 years, Occ; House wife, R/o. Krishna Nagar, New Check Post, Vijayawada.
...Defendants No.3

Please take Notice that, the Plaintiff filed the above Suit for Declaration to Declare the documents as null and void Perpetual Injunction in respect of suit schedule property, against you and others the said case is posted on 04-06-2024 for your appearance at 10.30 a.m. on the above said court, as such please make it convenient to attend on 04-06-2024 either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte in your absence.

// BY ORDER OF THE COURT //

(D. VENKAT REDDY)
Advocate.
H.No.11-8-157/A, Road No.9, Kranthi Nagar, Kothapet, Hyderabad. Cell: 99480 97075.

కౌంటింగ్‌కు సంసిద్ధంగా ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జూన్ 4న కష్ణా యూనివర్సిటీలో జరిగే ఓట్ల లెక్కింపుకు అధికారులంతా పూర్తి అవగాహనతో సిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్ లోని స్పందన సమావేశపు మందిరంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి సాధారణ ఎన్నికలు 2024కు సంబంధించి ఆర్వోలు, ఏఆర్వోలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియపై శిక్షణా తరగతులు నిర్వహించారు.స్ట్రాంగ్ రూముల నుండి కంట్రోల్ యూనిట్ బాక్సులను కౌంటింగ్ హాలుకు తీసుకువచ్చే విధానం దగ్గర నుండి వాటికున్న సీళ్ళను పరిశీలించుకుని ఓపెన్ చేయడం, ప్రతి రౌండ్ కి ఫలితాలు ప్రకటించే విధానం, కౌంటింగ్ పూర్తి అయ్యాక తిరిగి ఈవీఎంలను స్ట్రాంగ్ రూములకు చేర్చడంపై ఎన్నికల అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కష్ణా యూనివర్సిటీలోని ఓట్ల లెక్కింపు కేంద్రంలో ప్రతి టేబుల్ కు కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్లను లాటరీ పద్ధతిలో కేటాయిస్తామన్నారు. ఆ రోజున నిర్వర్తించవలసిన బాధ్యతలపై అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, అందుకు ఆర్వో హ్యాండ్ బుక్, ఈవీఎం మాన్యువల్సును చదివి అవగాహన ఏర్పరచుకోవాలని, తద్వారా ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఉండేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించడం జరుగుతుందని,

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

వాటి ఫలితాలను మాత్రం ఈవీఎంల లెక్కింపు ఫలితాలతోనే ప్రకటించటం జరుగుతుందన్నారు.ఈ ప్రక్రియ మొత్తం సీసీటీవీల పర్యవేక్షణతో పాటు వీడియోగ్రఫీ చేయడం జరుగుతుందని, ఎలాంటి అవకతవకలు జరిగే అవకాశం లేదన్నారు. కౌంటింగ్ సమయంలో అభ్యర్థుల ఏజెంట్లు సంబంధిత ఆర్వోల అనుమతి లేకుండా కౌంటింగ్ హాలు నుండి బయటకు వెళ్లకుండా చూసుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ల ఓట్లను జాగ్రత్తగా పరిశీలించాలని, చెల్లిన, చెల్లని ఓట్ల విషయంలో భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలన్నారు. కంట్రోల్ యూనిట్లలోని ఓట్లను లెక్కించే క్రమంలో సందేహాలు ఉన్న ఏజెంట్లకు వారి కోరిక మేరకు తిరిగి అభ్యర్థులకు పోలైన ఓట్లను చూపించవచ్చన్నారు.ఓట్ల లెక్కింపు ఉదయం 8 గంటలకే మొదలవుతుంది కనుక అధికారులు, సిబ్బంది ముందుగానే కేంద్రానికి చేరుకుని లెక్కింపు ప్రక్రియకు ముందు చేపట్టవలసిన పనులను పూర్తి చేసుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుపై అవనిగడ్డ నియోజకవర్గ ఆర్వో సుబ్రహ్మణ్యం, ఈవీఎంల ఓట్ల లెక్కింపుపై పెనమలూరు నియోజకవర్గ ఆర్వో డి రాజు, ఓట్ల లెక్కింపు ప్రక్రియ అనంతరం ఈవీఎంల భద్రత అంశంపై గుడివాడ ఆర్వో పి పద్మావతి, మచిలీపట్నం ఆర్ఓ ఎం వాణి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నికల అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. జిల్లా రెవిన్యూ అధికారి కే చంద్రశేఖర రావు, ఏడు నియోజకవర్గాల ఆర్వోలు, ఏఆర్ఓలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉయ్యూరు సిఐ హబీబ్ బాష

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు : సిఐ

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఎన్నికల కోడ్, 144వ సెక్షన్ అమలులో ఉన్న నేపథ్యంలో పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఉయ్యూరు సీఐ హబీబ్ బాష అన్నారు. టీటీడీ కళ్యాణ మండ పంలో శుక్రవారం ఉయ్యూరు పట్టణ, రూరల్ స్టేషన్ల పరిధిలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వ హించి, గ్రామాల్లో ఏవిధమైన అల్లర్లు,అలజడి, ఆందోళనకు తావులేకుండా ప్రశాంత వాతావరణానికి సహకరించాలన్నారు. పోలీస్ యాక్ట్ 30 ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఏవిధమైన అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా అందరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. కౌంటింగ్ రోజున విజయోత్సవాలు, ర్యాలీలు, రోడ్లు చేయరాదని, డీఎస్పీ అనుమతితో తరువాత నిర్వహించుకోవాలన్నారు. ఉయ్యూరు ఎస్సై గణేశ్కుమార్, రూరల్ ఎస్సై అవినాశ్ పాల్గొన్నారు.

డోర్ టు డోర్ సర్వేని పర్యవేక్షిస్తున్న కె.ఏడుకొండలు

ఇంటింటి సర్వే

ప్రజాశక్తి-గూడూరు : ప్రతిఒక్క వికలాంగ విద్యార్థినీ పాఠశాలలో నమోదు చేయడమే సర్వే ముఖ్య లక్ష్యమని సమగ్ర శిక్ష కృష్ణా జిల్లా సహిత విద్య సమన్వయకర్త కె.ఏడుకొండలు అన్నారు. 18 సంవత్సరాల వికలాంగ విద్యార్థుల గుర్తింపు, పాఠశాలలో నమోదులో భాగంగా మే 1వ తేదీ నుండి జూన్ 9 వరకు 40 రోజుల పాటు సహిత విద్య రిసోర్స్ పర్సన్ లతో డోర్ టు డోర్ సర్వే కార్యక్రమం జరుగుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం గూడూరు లోని సర్వే తీరుని పర్యవేక్షించి ఆయన మాట్లాడుతూ, ఏ ఒక్క వికలాంగ విద్యార్థి బడి బయట లేకుండా చూడటమే ఈ సర్వే ముఖ్య లక్ష్యమని, 3-18 సంవత్సరాలల వికలాంగ పిల్లలు సమీపంలోని పాఠశాలలో లేదా భవిత కేంద్రంలో అడ్మిషన్ అయి వుండాలి అని అన్నారు. ఎంఈఒ-2 పి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దివ్యాం గులకు సమగ్ర శిక్ష ద్వారా అనేక సదుపాయాలు కలుగు తాయని, తల్లిదండ్రులు స్వల్ప వైకల్యం ఉన్న పిల్లలను భవిత కేంద్రానికి పంపాలని అన్నారు. ఈ సర్వే లో ఐ.ఈ. ఆర్పీ. రమాదేవి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

టెన్త్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షాల ప్రారంభమైన మొదటి రోజు ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్షకు 358 (22.63) శాతం ,మంది హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తాహెరా సుల్తానా తెలిపారు. మొత్తం 1582 మంది హాజరు కావలసి ఉండగా 358 విద్యార్థిని విద్యార్థులు మాత్రమే హాజరయ్యారన్నారు .1224 మంది (77.37) శాతం గైర్హాజరయ్యారు అని డిఇఓ తెలిపారు. డీఈఓ రెండు, ఫ్లేయింగ్ స్కాట్ పది, అసిస్టెంట్ కమిషనర్ 3 సెంటర్లు తనిఖీ చేసినట్లు తెలిపారు ఏటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదన్నారు

పరీక్షా కేంద్రం వద్ద తనిఖీ చేస్తున్న డిఇఒ తహెరా సుల్తానా

స్థానికులతో మాట్లాడుతున్న సిఐ నరసింహమూర్తి

వీరవల్లిలో పోలీసుల కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి-గన్నవరం : హనుమాన్‌జంక్షన్ సిఐ అల్లు నరసింహ మూర్తి ఆధ్వర్యంలో వీరవల్లి ఎస్ఐ చిరంజీవి, హనుమాన్ జంక్షన్ ఎస్సైలు జనార్ధన్, అర్జమ్మ, అత్కూరు ఎస్సై పైడిబాబు, సిబ్బందితో శుక్రవారం తెల్లవారుజామున ఐదు గంటల నుంచి వీరవల్లి గ్రామంలోనీ శాలివాహన కాలనీ నందు కార్డాన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. సదరు ఏరియాలో ఉన్న ప్రతి ఇంటిని ప్రతి వ్యక్తిని డోర్ టు డోర్ తనిఖీ చేసి వారికి ఎటువంటి కొత్త, అనుమానాస్పద వ్యక్తులను అనుమతి ఇవ్వరాదని చెప్పారు. ఒకవేళ ఎవరైనా కొత్త వ్యక్తులు తిరుగుతున్న ఎడల పోలీసులకు తెలియపరచాలని, సరైన రికార్డులు లేని 10 ద్విచక్ర వాహనాలు సీజ్ చేశారు.

కౌంటింగ్ ఆపాలని వినతి

ప్రజాశక్తి-గుంటూరు : ఇటీవల పార్లమెంటు, శాసనసభకు జరిగిన ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ ఆదేశాలను తుంగలో తొక్కి అభ్యర్థులు వందల కోట్ల రూపా యలు ప్రచారాలకు ఖర్చు పెట్టడంతో పాటు ఓటర్ల ప్రలోభాలకు ఖర్చుపెట్టారని కనుక కౌంటింగ్ నిలిపివేయాలని, అభ్యర్థుల ఖర్చులపై నిగ్గు తేల్చి, ఆ అభ్యర్థులను అనర్హులుగా ప్రకటించాలని లోక్ తాంత్రిక జనతాదళ్ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి బూరుగ రత్నం కోరారు. ఈమేరకు జిల్లా ఎన్నికల అధికారి యం. వేణుగోపాల్‌రెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందచేశారు. పార్లమెంటు అభ్యర్థి రూ.95 లక్షలు, అసెంబ్లీ అభ్యర్థి రూ.40 లక్షల వరకు ఖర్చు చేయాలని చట్టం చెబుతున్నా ఏమాత్రం పాటించకుండా కోట్లాది రూపాయలు వెచ్చించి ఓటర్లను ప్రలోభాలకు గురిచేశా రని, ప్రజాస్వామ్యాన్ని అప హా స్యం చేశారని రత్నం అన్నారు. ఈ అంశాలపై విచారణ చేసి చర్యలు తీసుకోకుంటే రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానాన్ని ఆశ్రయి స్తామన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందచేస్తున్న రత్నం

1620వ రోజుకు రైతుల దీక్షలు

ప్రజాశక్తి - తుళ్లూరు : రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతి కొనసాగాలని డిమాండ్ చేస్తూ రైతులు చేస్తున్న దీక్షలు శుక్రవారంతో 1620 వ రోజుకు చేరాయి. తుళ్లూరు,వెంకటపాలెం, అనంతవరం,వెలగపూడి తదితర గ్రామాల్లో దీక్షలు సాగాయి.ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా అమరావతిని నిర్మించాల్సిందేనని రైతులు,రైతు కూలీలు,మహిళలు స్పష్టం చేశారు.అమరావతి వెలుగు కార్యక్రమంలో భాగంగా కొవ్వొత్తులు వెలిగించి బిల్డ్ అమరావతి - సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు.

హజ్ యాత్రకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-గన్నవరం : వక్ఫ్ బోర్డ్ సీఈవో, హజ్ కమిటీ ఈవో అబ్దుల్ ఖదీర్ అధ్యక్షతన హజ్ కమిటీ సభ్యులు దూదేకుల కార్పొరేషన్ ఎండి గౌస్ పీర్, డైరెక్టర్, ఉర్దూ అకాడమీ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో శుక్రవారం కేసరపల్లి శివారు దుర్గపురంలో సమావేశం జరిగింది. సిఆర్డిఏ అదనపు కమిషనర్ అలీమ్ భాష హజ్ క్యాంపులో యాత్రికులకు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా, దిశా నిర్దేశం చేశారు. వివిధ జిల్లాల నుండి పవిత్ర హజ్ యాత్రకు యాత్రికులు 26న క్యాంపుకు వస్తారని అన్నారు. క్యాంపులో తాగునీరు సరఫరా, అంతరాయం లేని విద్యుత్ సరఫరా, క్యాంపు ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా శానిటేషన్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచిం చారు. వైద్య సిబ్బందితో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి 692 మంది పవిత్ర హజ్ యాత్ర చేయనున్నారని, వీరి కోసం ఈనెల 27, 28, 29 తేదీల్లో 3 విమానాలలో గన్నవరం విమానాశ్రయం నుండి హజ్ యాత్రకు బయలుదేరనున్నారని తెలిపారు. మొదటి విమానం ఈనెల 27వ తేదీ ఉదయం 8:45 గంటలకు 322 మంది, రెండవ విమానం ఈనెల 28వ తేదీ సాయంత్రం 4:55 గంటలకు 322 మంది, మూడవది ఈనెల 29వ తేదీ మధ్యాహ్నం 2:50 గంటలకు 48 మంది గన్నవరం విమానాశ్రయం నుంచి బయలు దేరతారన్నారు. విమానం బయలుదేరు సమయానికి 6 గంటల ముందుగా గన్నవరం విమానాశ్రయంలో యాత్రికులు రిపోర్టు చేయవలసి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న డిపిఓ నాగేశ్వర నాయక్ క్యాంపు వద్ద సానిటేషన్, తాగునీటి సరఫరా మరియు ఎలక్ట్రిసిటీకి సంబంధించి సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి షంసున్నీసా బేగం, ఆర్ అండ్ బి, ఆరోగ్య శాఖ మరియు విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

డిజిపికి వినతిపత్రం అందజేస్తున్న టిడిపి నాయకులు బేగ్, ఇక్బాల్

కానిస్టేబుళ్లకు అలవెన్సు అందించాలని డిజిపికి వినతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : రాష్ట్రంలో ఉన్న కానిస్టేబుళ్ళకు అలవెన్సు అందించాలని, రాష్ట్రంలో జూన్ 4న జరగబోయే ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను మాజీ ఎమ్మెల్సీ ఎం.డి.ఇక్బాల్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్ శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు బుద్దా వెంకన్న

పోలింగ్‌లో టిడిపికే ప్రజలు పట్టం కట్టారు

బుద్దా వెంకన్న

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇటీవల జరిగిన పోలింగ్‌లో ఎన్‌డిఎ కూటమికే ప్రజలు పట్టం కట్టారని, 130 స్థానాలతో విజయం ఖాయమని, చంద్రబాబు సిఎంగా ప్రమాణ స్వీకారం చేస్తారని టిడిపి నాయకులు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న తెలిపారు. శుక్రవారం వన్‌టౌన్‌లోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ 2019 వరకు టీడీపీని చంద్రబాబు ఒక్కరే నడిపించారని, ఆ తర్వాత చంద్రబాబుతో పాటు లోకేష్, భువనేశ్వరి, బ్రాహ్మణి నాలుగు దిక్కులుగా పార్టీ కోసం పని చేశారన్నారు. గత ఎన్నికలలో 23 సీట్లు టీడీపీకి వస్తే పార్టీ పని అయ్యిందని, పదవులు అనుభవించిన వారే వెటకారం చేశారన్నారు. ఈ ఐదేళ్ల టీడీపీ కోసం చంద్రబాబు కుటుంబం మొత్తం నిలబడిన విషయం గుర్తు చేశారు. వారికి అండగా లక్షలాది మంది కార్యకర్తలు, ప్రజలు అండగా నిలిచారన్నారు. 226 రోజుల్లో 3వేల 132 కిలో మీటర్లు నారా లోకేష్ పాదయాత్ర చేశారని గుర్తు చేశారు.

అల్లర్లకు పాల్పడొద్దు : ఎస్ఐ

ప్రజాశక్తి- తిరువూరు :

జూన్ 4న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అల్లరులు గొడవలకు పాల్పడొద్దని తిరువూరు సెక్టార్ వన్ ఎస్ఐ సత్యనారాయణ సూచించారు. మండలంలోని ఆంజనేయపురంలో శుక్రవారం పోలీసులు గ్రామస్తులకు ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు. రెచ్చగొట్టే వ్యాఖ్యానాలు చేయడం, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం, డిజె సౌండ్ సిస్టం వినియోగించడం, నలుగురికి మించి గుంపులుగా జనం చేరడం నిషిద్ధమని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసు కుంటామని ఎస్ఐ హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు సహకరిం చాలని గ్రామస్తులకు సూచించారు.

అండర్ -19,23 క్రికెట్ జట్లు ఎంపికలు

ప్రజాశక్తి - నందిగామ : ఏపీ యూత్ టీమ్-20 క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అండర్-19, అండర్-23 క్రికెట్ జట్ల ఎంపికలు జరగనున్నాయి. ఈ మేరకు అసోసియేషన్ ప్రతినిధి భాస్కర్ గౌడ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈరోజు ఉదయం 9 గంటలకు నందిగామ జడ్పీ హైస్కూల్లో సెలక్షన్స్ ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఆసక్తి కల క్రీడాకారులు సెలక్షన్స్ లో పాల్గొనాలని, ఎంపికైన వారు వచ్చే నెలలో గోవాలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు.

పేరు మార్పుతో అన్న ఆస్తిపై కన్ను

బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు

ప్రజాశక్తి - వన్‌టౌన్ :

తన అన్న ఆస్తిని కాజేసేందుకు ఓ వ్యక్తి ఏకంగా తన పేరును మార్చుకున్నాడు. అంతేకాకుండా బ్యాంక్ ఉద్యోగి అయిన తన కుమారుడి సర్టిఫికెట్లలో కూడా తండ్రి పేరు మార్చివేశాడు. ఈ వ్యవహారంపై భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... విజయవాడ నాలుగు స్తంభాల సెంటర్ ప్రాంతానికి చెందిన తలారి చిన్న కోటేశ్వరరావు అనే వ్యక్తి తన అన్న తలారి కోటేశ్వరరావు ఆస్తిని కాజేయాలనే దురుద్దేశంతో తన అన్న పేరును తన పేరుగా చెప్పుకున్నాడు. అన్న పేరున ఇచ్చిన పట్టా తనది అని తానే కోటేశ్వరరావు అని అతని ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకాలు, పిల్లల స్కూల్ రికార్డ్స్‌లోనూ అన్నింటిలోనూ తలారి కోటేశ్వరరావుగా మార్చుకున్నాడు. అంతేకాకుండా ఎస్బీఐలో డిప్యూటీ మేనేజర్‌గా పనిచేస్తున్న తన కొడుకు తలారి వీర మణికంఠ బాబు స్కూలు, కాలేజీ, బ్యాంక్ రికార్డ్స్‌లో కూడా తండ్రి పేరును కోటేశ్వరరావుగా మార్పు చేయించారు. ఈ విషయమై బాధితుడు తలారి కోటేశ్వరరావు కుమారుడు కోర్టును ఆశ్రయించగా కోర్టు ఆదేశాల మేరకు భవానీపురం పోలీసులు సదరు తలారి చిన్న కోటేశ్వరరావు, అతని భార్య తలారి కోటేశ్వరి, కొడుకు తలారి వీరమణికంఠ బాబు కుమార్తె వెలగలేటి శివ పార్వతి ఏ. స్పందనలపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

ఆ రెండు నెలలే నీటి సరఫరా

- ఎన్నికల అనంతరం తాగు, సాగునీరు బంద్
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

ఉన్న ఒక్క చేతిపంపు వద్ద నీటి కోసం ఉన్న స్థానికులు

ప్రజాశక్తి - తిరువూరు :

రెండు నెలల నుండి సరఫరా కానీ కుళాయి మంచి నీళ్ళు ఎలక్షన్ పుణ్యమా అంటూ 10 రోజులు మాత్రం వచ్చాయి. ఎలక్షన్ అయిపోయిన మరుసటి రోజు నుండి నీళ బంద్ అయ్యాయని తిరువూరు నియోజకవర్గ కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న అక్కపాలెం గ్రామ దళిత కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి కాలంలో తాగు, సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. తమ ఓట్లు కోసం ఆ పది రోజులు నీళ్ళు ఇచ్చారు తప్ప ఒక బాధ్యతగా ఇవ్వలేదన్నారు. మంచి నీళ్ల కోసమే కాకుండా వాడుకోవటానికి నీళ్ళు లేవని, చేతి పంపులు ద్వారా నేనే తెచ్చుకుందామంటే అవి కూడా లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీ మొత్తానికి ఉన్న ఒక్క చేతి పంపే అందరికీ దిక్కన్నారు. అవపం నీళ్లనే తాగుతున్నామన్నారు. నీళ్ల ఎందుకు రావడంలేదని అధికారులను అడిగితే మోటార్ కాలిపోయిందని చెబుతున్నారే గానీ మరమ్మతులు చేయించి నీళ్లు ఇస్తామని చెప్పటం లేదని మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తాగు సాగునీరు సరఫరా చేయాలని కాలనీ మహిళలు కోరుతున్నారు.

మండలంలో పోలీసుల కవాతు

ప్రజాశక్తి - కంచికచర్ల : ఎన్నికల ఫలితాలు వెలువడిన సమయంలో కవ్వింపు చర్యలు, ఘర్షణలకు పాల్పడటంవంటి చర్యలకు ప్రజలు దూరంగా ఉండి పోలీసులకు సహకరించాలని రూరల్ సిఐ పి.చంద్రశేఖర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విజయవాడ పోలీస్ కమిషనర్ పిహెచ్.డి. రామకృష్ణ ఆదేశాల మేరకు ఏసిపి డాక్టర్ రవి కిరణ్ సారథ్యంలో, రూరల్ సిఐ పి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కంచికచర్ల మండలం గని ఆత్కూరు గ్రామంలో శుక్రవారం సాయంత్రం కంచికచర్ల పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ సిఐ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి పోలీసులకు సహకరించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ పూర్తయ్యే వరకు అన్ని గ్రామాలలో 144 సెక్షన్, పోలీస్ 30 యాక్ట్ అమలు ఉందని, ఎన్నికల ఫలితాలు వెలువడిన సమయంలో కవ్వింపు చర్యలకు, ఘర్షణలకు దూరంగా ఉండాలని కోరారు. ఎవరైనా ఘర్షణలకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినవారిపై బైండవర్ కేసులు పెట్టటంతో పాటు షీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. రూరల్ సర్కిల్ పరిధిలో ప్రశాంత వాతావరణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఫ్లాగ్‌మార్చ్ కార్యక్రమంలో కంచికచర్ల ఎస్ఐలు సుబ్రహ్మణ్యం, హైమావతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కళాక్షేత్రంలో చాగంటి ప్రవచనం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో శుక్రవారం తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుచే ఏర్పాటుచేసిన 'శ్రీ మాతా వైభవం' ప్రవచనం యాత్రికులను ఆకట్టుకుంది. ఆధ్యాత్మిక, ధార్మిక ప్రవచనం ఏర్పాటు చేసిన సందర్భంగా శుక్రవారం సాయంత్రం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు తుమ్మలపల్లి కళాక్షేత్రానికి విచ్చేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ ఈవో రామారావు చాగంటి గొప్పతనాన్ని పద్య రూపంలో వివరించి, ప్రవచన కార్యక్రమాన్ని ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా కొందరు యాత్రికులు వినియోగించుకున్నారు. కనకదుర్గ యూట్యూబ్ ఛానల్ ద్వారా కూడా యాత్రికులు ఈ ప్రవచనాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ శ్రీనివాస్, జస్టిస్ జ్యోతిర్మయి, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ దంపతులు, దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్ ఆజాద్ మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రవచనం కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

చాగంటిని స్వాగతించిన దుర్గగుడి ఇఒ రామారావు

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - భవానీపురం : కబేళా విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో 11 కె.వి.సితార విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా ఈ నెల 24వ తేదీ శనివారం ఉదయం 8.00 గంటల నుండి 10.00 గంటల వరకు కబేళా సెంటర్, కోట నాగేశ్వరరావు వీధి, గణేష్ వీధి, ఆకుల సాంబయ్య వీధి, నాగ సాయి బాబా టెంపుల్ ఏరియా, బ్రహ్మయ్య కాలనీ, మిల్క్ కాలనీ, రోటరీ నగర్, మిథిలా నగర్, సితార సెంటర్ తదితర ప్రదేశాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విజయవాడ టౌన్ బి.వి.సుధాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

కృష్ణా నదిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కృష్ణా నదిలో ఓ గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన సంఘటనపై వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు శుక్రవారం ఉదయం సుమారు 11 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని 45 నుండి 50 సంవత్సరాల వయస్సు కలిగి వ్యక్తి విజయవాడ కృష్ణా నదిలో ఆత్మహత్య చేసుకున్నాడు. అతని ఎత్తు 5.6, ఛామన చాయ రంగు కలిగి ఉన్నాడు. నీలం, నలుపు, తెలుపు చెక్స్, హాఫ్ హ్యాండ్ టీ షర్ట్ ధరించి వున్నాడు. తెలుపు, పసుపు, ఎరుపు, పచ్చ రంగు టవల్ కలిగి వున్నాడు. అతని వివరాలు తెలిసిన వారు విజయవాడ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సిఐ 9440627076, ఎస్ఐ 8897788009 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

ఖాదర్ బాషాకు మాతృ వియోగం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ పశ్చిమ నియోజకవర్గ యుసిపిఐ (యు) ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన ఖాదర్ బాషా తల్లి షేక్ ఫాతిమున్నీసా (75) గుండె పోటుతో శుక్రవారం ఉదయం మృతిచెందారు.

ఆమెకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. వన్‌టౌన్‌లోని వించిపేట గాంధీబొమ్మ సెంటర్‌లోని ఏనుగుల వారి వీధిలో ఆమె మృతదేహాన్ని ఉంచారు. విషయం తెలుసుకున్న పశ్చిమ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆసిఫ్ షేక్, టిడిపి నాయకులు ఎం.ఎస్.బేగ్, పశ్చిమ సిపిఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు, ఎంసిపిఐ (యు) నాయకులు, పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు ఫాతిమున్నీసా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆమె అంత్యక్రియలు నిర్వహించారు.

కాలువల ఆధునికీకరణకు చర్యలేవి..?

- పెరిగిపోయిన గుర్రపు డెక్క
- నేటికీ పనులు ప్రారంభించని వైనం

గన్నవరం నియోజకవర్గంలో సాగు, మురుగు నీటి కాలువల్లో పూడిక పేరుకుపోవడంతో పాటు కట్టలు కోతకు గురై బలహీనమయ్యాయి. గుర్రపుడెక్క, తూటుకాడతో నిండిపోయింది. మరమ్మతులు చేపట్టడానికి జలవనరుల శాఖ అధికారులు ప్రతిపాదనలు రూపొందించి ఏడాది కిందట ప్రభుత్వానికి పంపించారు. గత ఐదేళ్లుగా కాలువల్లో మరమ్మతులు సరిగా చేపట్టడం లేదు. సకాలంలో పనులు చేయడం లేదు. వేసవిలో కాకుండా వర్షాలు కురిసే జూన్, జులైలో తూతూమంత్రంగా చేసి చేతులు దులిపేసుకుంటున్నారు.

కాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్క

ప్రజాశక్తి-గన్నవరం : చివరి ఆయకట్టుకు నీరందక పంటలు పండిపో తున్నాయి. భారీ వర్షాలు కురిసిన సమయంలో పొలాల నుంచి నీరు త్వరగా బయటకు వెళ్లకుండా వారం, పది రోజులు నిలిచి ఉండడంతో పంటలు ముంపు బారినపడి దెబ్బతిని అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఎన్నికల హడావుడి తగ్గడంతో ఇక కీలకమైన సాగునీటి కాలువలపై అధికారులు దష్టి పెట్టాల్సి ఉంది. ఈసారి నైరుతి రుతుపవనాలు ముందుగా వచ్చి జూన్ మొదటి వారంలోనే తొలకరి వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. మే నాలుగో వారం వచ్చినా కాలువల్లో ఇంకా పనులు ప్రారంభించలేదు. తక్షణమే అనుమతులు, నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.సీజన్ సమీపిస్తున్నా ఉంగుటూరు, బుడమేరు ఛానల్ మరమ్మతుల సంగతే మరిచారు. మరో రెండు నెలల్లో సాగునీటిని విడుదల చేయాల్సి ఉంది. అయినా ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు లేవు. దీంతో అన్నదాతల్లో ఆందోళనకు మెదలైంది. ఇంత వరకు ఛానల్ కు చేపట్టాల్సిన మరమ్మతుల సంగతే మరిచారు. వర్షాలు ప్రారంభమైతే పనులు చేపట్టే అవకాశం ఉండదు. ముందుగానే మేల్కొంటే ఛానల్ కింద సాగు చేసే రైతుల కష్టాలు గట్టెక్కుతాయి. ఉంగుటూరు పరిధిలోని బుడమేరు 27 కి. మీ పొడవున ఉన్న గ్రామాల్లో ముంపు సమస్యను రైతులు ఎదుర్కొం టున్నారు. సాగునీటి ఇబ్బందులను తీర్చగలిగి ఈ ఏరులో పూడిక తేత పనులు చేయించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. అదేవిధంగా ఏలూరు కాలువలపై ఆధారపడి గన్నవరం మండలంలో 16,500, ఉంగుటూరు మండలంలో 15,600, బాపులపాడు మండలంలో 4,576 హెక్టార్లలో వరి పంటను రైతులు సాగు చేస్తారు. గతేడాది సాగు నీటి కాలువల మరమ్మతుల కోసం సాగు నీటి శాఖాధికారులు పైసా నిధులు కేటాయించలేదు. కాలువలో గుర్రపుడెక్క తొలగించలేదు. కొన్ని కాలువల్లో మట్టి దిబ్బలు పేరుకుపోయాయి. కాలువలో సాగు నీరు పారుదల లేక నీటి కోసం అన్నదాతలు అనేక ఇబ్బందులు పడ్డారు. పంటను కాపాడుకోవడం కోసం ఆయిల్ ఇంజిన్లపై ఆధారపడి ఎకరాకు రూ.5వేలకు పైగా ఖర్చు చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ త్వరలో ప్రారంభం కానున్నా కాలువల మరమ్మతులు చేపట్టలేదు. ఇప్పటికైనా అధికారులు రంగంలోకి దిగి కాలవల్లో పూడికతీతలు చేపట్టాలని కోరుతున్నారు.

మాట్లాడుతున్న జయసూర్య

సోషల్ మీడియాలో వివాదాస్పద పోస్టులు పెట్టొద్దు : డిఎస్పి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం పోలీస్‌స్టేషన్‌లో డి.ఎస్.పి జయసూర్య మండలానికి సంబంధించిన వైస్సార్సీపీ , టిడిపి , జనసేన , బిజెపి పార్టీలకు చెందిన సోషల్ మీడియా నిర్వాహకులతో మీటింగ్ శుక్రవారం నిర్వహించారు. మాట్లాడుతూ... సోషల్ మీడియా రాజకీయ చర్చల ద్వారా విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, వ్యక్తిగత దాడులు, తప్పుడు సమాచారం వ్యాప్తి చేయకుండా అందరిని దష్టిలో ఉంచుకొని, ప్రతి ఒక్కరి అభిప్రాయాలు గౌరవిస్తూ నిర్మాణాత్మక సంభాషణలు పెట్టాలన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల ఫలితాలను పురస్కరించుకుని సోషల్ మీడియా వారు పోలీస్ వారికీ సహకరించాలని కోరారు. ఎవరైనా సోషల్ మీడియా అడ్మిన్ లేదా యూజర్ పైసూచనలు పాటించని యెడల వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నవరం సీఐ కే .వి .ఎస్.వి . ప్రసాద్గ, న్నవరం ఎస్. ఐ లు శివప్రసాద్, కనకదుర్గ పాల్గొన్నారు.

పుస్తకాలు రాక

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు 2024-25 విద్యా సంవత్సరానికి గాను విద్యా కానుక పథకం ద్వారా నోట్ బుక్స్, టెస్ట్ బుక్స్ చేరినట్లు ఎంఈఓ 1 జగన్మోహనరావు తెలిపారు. 8వ తరగతి విద్యార్థులకు 356 మందికి, తొమ్మిదవ తరగతి విద్యార్థులకు 419 మందికి, పదవ తరగతి విద్యార్థులకు 451 మందికి టెస్ట్ బుక్, నోట్ బుక్స్ అందినట్లు తెలిపారు. ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి విద్యార్థులకు రావలసిన నోట్ బుక్స్ టెక్స్ట్ బుక్స్ రెండు రోజుల్లో రానున్నట్లు తెలిపారు.

సచివాలయ సిబ్బందిలో అంతర్గత విభేదాలు

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలం వెంకటాపురం గ్రామ సచివాలయ ఉద్యోగుల గ్రూప్ తగాదాలు వివాదంగా మారాయి. వెంకటాపురం గ్రామ సచివాలయ ఉద్యోగుల మధ్య ఇటీవల మాటల యుద్ధం రావటంతో శుక్రవారం మోపిదేవి ఎంపీడీఓ శ్రీనివాస రావు వారిని తన కార్యాలయానికి పిలి పించి చర్చించారు. అయినా గ్రామ సచివాలయ ఉద్యోగులు ఆయన సమక్షం లోనే అరుపులు కేకలు వేసుకున్నారు. ఒకరిపై ఒకరు ఆరోపణ అస్త్రాలు సంధించుకున్నారు. విధినిర్వహణలో గైర్హాజర వుతున్న సహఉద్యోగులపై ఫిర్యాదులు చేసుకున్నారు. క్రమశిక్షణ, సమయపాలన, స్వీయ నియంత్రణ పాటిస్తూ వ్యక్తిగత గౌరవ మర్యాదలకు భంగం కలుగకుండా విధులు నిర్వర్తించాలని, లేకుంటే క్రమశిక్షణ చర్యలు తప్పవని ఎంపీడీఓ స్పష్టం చేశారు. మరోపక్క మండల పరిధిలోని పలు సచివాలయంలో పని చేసే సిబ్బంది పై అధికారుల పర్యవేక్షణ కూడా లేకపోవడం సకాలంలో విధులకు హాజరు కావడం లేదు అని ప్రజలు అంటున్నారు

సమావేశంలో పాల్గొన్న సచివాలయ ఉద్యోగులు

రేపు మండలి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఈనెల 26న అవనగడ్డ గాంధీ క్షేత్రంలో కష్ణాజిల్లా రచయితల సంఘం దివిసీమ సాహితీ సమితి ఆధ్వర్యంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ 68వ జన్మదిన వేడుకలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ఉదయం పదిన్నర గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమంలో బుద్ధ ప్రసాద్కు అభినందన సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల బుద్ధ ప్రసాద్ కతి సేకరణ చేయనుండగా ఆత్మీయ అతిథులు సినీ రచయిత బుర్ర సాయి మాధవ్, గజల్ శ్రీనివాస్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి లక్ష్మారెడ్డి వాసిరెడ్డి, విద్యాసాగర్ విశ్వనాథ సాహిత్య అకాడమీ కార్యదర్శి మోదుగుల రామకష్ణ, కష్ణాజిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి వి పూర్ణచంద్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - గుడివాడ : విద్యుత్ మరమ్మతులు నిర్వహణ నిమిత్తం 25వ తేదీ ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు ఆర్ఓబి వర్క్స్ నిమిత్తం నిలిపి వేయునట్లు ఎపిఎస్పిఎస్డీఎల్ డి1 ఏఈ పి.భానుప్రకాష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణపురం, పెద్దవీధి, బంటుమిల్లి రోడ్డు, బస్టాండ్ రోడ్, ఆటోనగర్, టిట్కో జగనన్న కాలనీ పరిసర ప్రాంతాలు విద్యుత్ సరఫరా మరమ్మతులు చేయుటకు నిలిపి వేస్తున్నట్లు చెప్పారు. కావున వినియోగదారులందరూ సదరు విషయాన్ని గమనించి సహకరించగలరని కోరారు.

ఎలుకల నివారణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు

ప్రజాశక్తి-ఘంటసాల : గ్రామీణ వ్యవసాయ కషి అనుభవ కార్యక్రమంలో భాగంగా జాతీయ సేవా పథకంలో 4వ రోజు బాపట్ల అగ్రికల్చర్ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఘంటసాలలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం రైతులకు సామూహిక పద్ధతిలో ఎలుకల నివారణ చేసే కార్యక్రమంపై అవగాహన కల్పించారు. విషపు ఎర ఎలా తయారు చేయాలో వివరించి, వాటి ఉపయోగాలను తెలియజేశారు. అనంతరం స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో స్థానిక జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలోని చెత్తా చెదారాన్ని తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు డా.అపర్ణ, డా.విజయకుమార్, విద్యార్థుల బందం పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు సాయం

సాయం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధిలోని రామకష్ణపురం గ్రామానికి చెందిన బెల్లంకొండ రత్న కుమారి పూరిల్లు అగ్ని ప్రమాదం సంభవించి గురువారం రాత్రి పూర్తిగా దగ్ధమైంది. విషయాన్ని తెలుసుకున్న కోడూరు మండల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు శుక్రవారం మచిలీపట్నం రెడ్ క్రాస్ సొసైటీ వారు అందించిన గహ ఉపకరణ వస్తువులు, కోడూరు గ్రామానికి చెందిన మాజీ డి సి వైస్ చైర్మన్ కాగిత రామారావు, కోడూరు ఏఎస్ఐ వీరాంజనేయులు సహకారంతో 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు, కూరగాయలు అందించారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల శాఖ చైర్మన్ వేజెండ్ల శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ తోట శ్రీనివాసరావు, సభ్యులు కొండవీటి సురేష్, గ్రామస్తులు అద్దంకి పాండు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

దిడ్ల రాఘవులు మృతికి సంతాపం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అనారోగ్యంతో బుధవారం మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు దిడ్ల వీర రాఘవులు మృతికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు సంతాపం తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నీతి నిజాయితీతో రాజకీయాలు కొనసాగిస్తూ నిబద్ధతగల రాజకీయ నేతగా సౌమ్యుడు స్నేహశీలి అయిన రాఘవులు మతి తనను ఎంతగానో బాధ కలిగించిందన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలన్నిటిని వ్యతిరేకించే ఉద్యమాలలో ఆయన తమతో పాటు కలిసి వచ్చారని అనేక పోలీసు కేసులలో కూడా నేరారూపణలు ఆరోపించబడ్డాయని అన్నారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా కాంగ్రెస్ పార్టీని వదలకుండా ఆ జెండాను భుజాలపై మోస్తూ పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తున్న రాఘవులు మరణం ఆ పార్టీకి తీరని లోటుగా తెలిపారు. అదేవిధంగా మంచి మిత్రుని కోల్పోయామని ఈ సందర్భంగా ఆయన మతికి సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు నారాయణరావు సానుభూతి తెలిపారు.

గ్రామాల్లో పోలీసుల కవాతు

ప్రజాశక్తి - గంపలగూడెం : గ్రామాల్లో ప్రజలు ప్రజాప్రతినిధులు ఇతరులు సమయమనం పాటించాలని, తిరువూరు సిఐ షేక్ అబ్దుల్ నబీ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం దుందిరాలపాడు, తునికిపాడు గ్రామాల్లో పోలీసు బలగాలతో కవాతు నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించారు. జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. గ్రామ వీధుల్లో కవాతు అనంతరం ప్రధాన కూడళ్లలో ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో ఎవరు, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వొద్దన్నారు. అటువంటివి జరిగినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తామున్నామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ ఎస్ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

గొడవలకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి - విస్సన్నపేట : శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ జి.రామకృష్ణ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తిరువూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ నబి హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ అబ్దుల్ నబి మాట్లాడుతూ వచ్చే నెల 4వ తారీఖు న ఎన్నికల లెక్కింపు నేపథ్యంలో ఎలాంటి గొడవలు హింసాత్మక ఘటనలకు పాల్పడొద్దని తిరువూరు నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో ఎక్కడైనా టపాసులు కాల్చినా డీజేలు పెట్టినా, బాటిల్లో పెట్రోలు కొట్టినా కఠిన చర్యలు తప్పవన్నారు. గెలిచిన వాళ్లు ఊరేగటం కానీ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంకానీ ప్రజాస్వామ్యానికి చేయొద్దని తెలిపారు. హింసాత్మక ఘటనలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

రెడ్డిగూడెం : ఎలక్షన్స్ అనంతరం రాష్ట్రంలో జరిగిన సంఘటనల నేపథ్యంలో రానున్న కౌంటింగ్ రోజు గ్రామాలలో ఎటువంటి అల్లర్లు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా 24 .5 .2024 వ తేదీ తెల్లవారుజామున రుద్రవరం గ్రామం రెడ్డిగూడెం మండలంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు మైలవరం సిఐ కిషోర్ బాబు , రెడ్డిగూడెం ఎస్ ఐ గోవింద్ తెలిపారు. కమిషనర్ ఆఫ్ పోలీస్, విజయవాడ కమిషనరేట్ రామకృష్ణ, ఐపిఎస్, డిసిపి కె.శ్రీనివాస్ ఐఎఎస్ , రూరల్ జోన్ వారి ఆదేశాల మేరకు మైలవరం ఏసిపి ఎస్ మురళీమోహన్ వారి సూచనల వరకు ఈరోజు తెల్లవారుజామున మైలవరం సర్కిల్ సిబ్బంది, తిరువూరు సర్కిల్ సిబ్బంది కలిసి రుద్రవరం గ్రామంలో అనుమానిత వ్యక్తులు గాని, గొడవలు సృష్టించే వ్యక్తులు గానీ లేక ఏమైనా మారణాయుధాలుగాని ఇతరత్రా అసాంఘిక కార్యక్రమాలకు గానీ గొడవలు గానీ ఉపయోగించే పరికరాలు కొరకు సోదాలు నిర్వహించినట్లు సోదాల్లో 70 వరకు బైక్స్ వెరిఫై చేసి సరైన ధ్రువపత్రాలు లేని నాలుగు బైక్స్‌లో స్వాధీన పర్చుకున్నట్లు తెలిపారు. గుంపులుగా తిరగడం, కూర్చోవడం, సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకూడదన్నారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు, గొడవలు సృష్టించే ప్రయత్నం చేయడం చేస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో వాట్సాప్ గ్రూపుల్లో గానీ, ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలలో ఎవరైనా రెచ్చగొట్టే విధంగా కానీ, రెండు గ్రూపుల మధ్య గొడవలు సృష్టించే ఏ విధమైన పోస్టులు పెట్టినా కేసు నమోదు చేస్తామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

రెడ్డిగూడెంలో కార్డెన్ సెర్చ్‌లో పోలీసులు

తాగునీరందించాలని సిపిఎం వినతి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణంలో మంచినీటి సమస్య పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం నందిగామ మున్సిపల్ అధికారి ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నందిగామ కార్యదర్శి కె. గోపాల్ మాట్లాడుతూ నందిగామ పట్టణంలో 20 వార్డుల్లో మంచినీటి సమస్య చాలా ఇబ్బందిగా ఉందన్నారు. మంచి నీరు అందక దాహం కేకలతో నందిగామ పట్టణ ప్రజలు అల్లాడిపోతున్నారని తెలిపారు. కృష్ణానదికి నందిగామ పట్టణం చాలా దగ్గరలో ఉన్న సరే మంచినీటి సమస్య పరిష్కారం కాని పరిస్థితి కనపడుతుందన్నారు. నందిగామ పట్టణంలో ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప ప్రజల మంచినీళ్ల కష్టాలు మాత్రం తప్పటం లేదన్నారు. నందిగామ పట్టణ ప్రజలకు సరైన మంచినీరు అందించే పరిస్థితి కనపడటం లేదన్నారు. గతంలో ట్రాక్టర్ల ద్వారా మంచినీరు అంది ఇప్పుడు ట్రాక్టర్లు ద్వారా కూడా మంచినీరు అందించడానికి ట్రాక్టర్ల యజమానులు కూడా బిల్లులు రాక ట్రాక్టర్లు నిలిపి వేశారన్నారు. నందిగామ పట్టణంలో ప్రజలు చాలా తీవ్రంగా మంచినీటి సమస్య ఇబ్బంది పడతున్నారని తెలిపారు. తక్షణమే మున్సిపల్ కమిషనర్ నందిగామ పట్టణ ప్రజలకు మంచినీటి అందించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే చాలా వార్డుల్లో 15 రోజులు అయినా సరే మంచినీరు అందిన పరిస్థితి కనపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం, కరి వెంకటేశ్వరరావు, జి.గోపినాయక్, శ్రీ నివాస్, శ్రీను,వి.ఏసోబు. తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణే నిజమైన నాయకత్వం

ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ కర్లపాటి వెంకట శ్రీనివాసరావు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : నిజమైన నాయకత్వం అంటే ప్రజాస్వామ్య విలువల పరిరక్షణను నొక్కి చెప్పడమేనని ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అన్నారు. ఎన్నికల అనంతరం రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు ప్రజాస్వామ్య వాదులను ఆందోళనకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు ఓటములను ప్రజా ప్రతినిధులు సమదృష్టితో స్వీకరించగల గాలన్నారు. ఈ సమతుల్య దక్పథమే నిజమైన నాయకత్వ లక్షణమని పేర్కొన్నారు. నిజమైన నాయకత్వం విజయాలతోనే కాక ఎదురు దెబ్బలతోనూ వస్తుందని, ఎన్నికల ఫలితాలను గౌరవంగా స్వీకరించటం ప్రజాస్వామ్య ఆరోగ్యానికి అవసరమైన గౌరవమని, స్థిరత్వమని పేర్కొన్నారు. హింసను ప్రతి ఒక్కరూ నిర్ద్వంద్వంగా ఖండించాలని, హింసను ప్రోత్సహించటం లేదా హింస పట్ల ఉదాసీనంగా వ్యవహరించటం ప్రజాస్వామ్య ప్రక్రియను బలహీనపరుస్తుందని, ఇది ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. శాంతియుతంగా నిర్మాణాత్మకంగా ప్రజల గొంతు వినిపించేలా, గౌరవించేలా ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవటం నిబద్ధతగా ఉండాలని తద్వారా ప్రజాస్వామ్య సంస్థల పవిత్రతను కాపాడాలన్నారు.

లింగాలపాడు లో లక్ష్మీ పేరంటాళ్ళు రథోత్సవం

ప్రజాశక్తి - నందిగామ : మండలంలోని లింగాలపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ పేరంటాల అమ్మవారి తిరణాల మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో రాష్ట్రంలో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున నిబంధనలు అనుసరించి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇఒ పణికుమార్ తెలిపారు. ఆలయ ఇఒ పణికుమార్ పర్యవేక్షణలో శ్రీ లక్ష్మీ పేరంటాల అమ్మవారికి పల్లాడు జిల్లా దుర్గి మండలం ధర్మవరం గ్రామానికి చెందిన దిగు మర్తిమనోజ్ కుమార్ కుటుంబ సభ్యులు, లింగాలపాడు మెట్టినిల్లు చిరుమామిళ్ల సాయి కుటుంబ సభ్యులు తోపాటు దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి కుమారి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ పేరంటాల అమ్మవారిని వేదక్తంగా గద్దె దింపే కార్యక్రమంతో పాటు మేళతాళాలు మంగళ వాయిద్యాలు నడుమ రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి కుమారి అమ్మవారి తిరణాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఏర్పాట్లు తోపాటు ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు.

లింగాలపాడు లో లక్ష్మీ పేరంటాళ్ళు అమ్మవారి రథోత్సవం దృశ్యం

అభివృద్ధి చెందని మునేరు కాలువలు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో మునేరు కాలువలు అభివృద్ధి చేయకపోవడంతో నీరు ప్రవహించడం లేదు. పలు చోట్ల కాలువలలో కంప చెట్లు పెరిగి అడవిని తలపిస్తుంది. రెండు సంవత్సరాల నుండి వేసవిలో కాలువలు మరమ్మతులు చేయకపోవడంతో ఖరీఫ్‌లో సాగు నీరు అందని దుస్థితి నెలకొంది. ఇరిగేషన్ అధికారులు ప్రతిపాదనలు పంపిన నిధులు మంజూరు కావటం లేదు. పోచంపల్లి ప్రధాన కాలవ చివరగా వున్న పల్లగిరి వద్ద మునేరు కాలవలో కంప చెట్లు పెరిగి నీటి పారుదలకు ఆటంకంగా మారింది. ఈ కాలవపై పలు చోట్ల డ్రాపులు దెబ్బ తిన్నాయి. ఈ కాలవపై ఆయకట్టు పరిధిలో వత్సవాయి, పెనుగంచిప్రోలు, నందిగామ మండలాలలో 16,427 ఎకరాలకు సాగునీరు అందించవలసి ఉంది. కాలువ ఆయకట్టు పరిధిలో ఖరీఫ్‌కు పత్తి, మిర్చి, వరి తదితర పంటలు సాగు ఉంటుంది. ఏటా సాగునీరందక రైతులు నష్టపోతున్నారు. కాలవలు అభివృద్ధికి ప్రతిపాదనలు పంపినా ఇరిగేషన్ శాఖ నిధులు మంజూరు చేయడం లేదు. కొందూరు, మాగల్లు గ్రామాలు రైతులకు సాగు నీరు అందించే తువ్వ కాలవ రెండేళ్లగా అభివృద్ధి చేయడం లేదు. ఎన్ఎస్‌పి, కంచల, ఏటూరు కాలవలు అనుబంధంగా ఉన్న పొక్కునూరు, కేతవీరునిపాడు, చందాపురం మైనర్ కాలవలు నిర్వహణ లేక పూడి పోతున్నాయి. పలుచోట్ల ఉపాధి హామీ పథకం కూలీలతో తాత్కాలిక పనులు చేయిస్తున్నారు. కాలవలు శాశ్వత మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు.

ఒకే విద్యా విధానం అమలు చేయాలి

ప్రజాశక్తి - గంపలగూడెం : రాష్ట్ర వ్యాప్తంగా, ఒకే విద్యా విధానం అమలు చేయాలని ఎన్టీఆర్ జిల్లా యుటిఎఫ్ మాజీ కౌన్సిలర్ చింతా అప్పా రావు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఒకే తరగతి చదివే ప్రతి విద్యార్థి స్టేట్ సిలబస్ లేదా సీబీఎస్ఈ సిలబస్‌ను అనుసరిస్తే ఒకే రకమైన ఫలితాలు వస్తాయన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో జ్ఞానం కలిగిన విద్యార్థులు అనేక సదవకాశాలను కోల్పోతున్నట్లు వివరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలేల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర విద్యా విధానం ఉండాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నత చదువులు చదివినప్పటికీ, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో దెబ్బతింటున్నట్లు తెలిపారు. అందువేర రాష్ట్రవ్యాప్తంగా ఒకే పరీక్ష విధానం, ఒకే సిలబస్, ఒకే పద్ధతిని కలిగి ఉన్నట్లయితే విద్యార్థులు సత్ఫలితాలను పొందే అవకాశం ఉందని వివరించారు. పై విషయాలను రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ పునరాలోచన చేసి విద్యా విధానంలో మార్పులు తేవాలని అప్పారావు కోరారు. కొన్నేళ్లుగా, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల విద్య బోధన ఉపాధ్యాయునిగా అప్పారావు పనిచేస్తూ 100శాతం ఫలితాలకు కృషి చేస్తున్న విషయం తెలిసిందే.

లక్ష్మీనరసింహస్వామి తెప్పోత్సవం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని వేదాద్రి గ్రామంలో గల శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవంలో భాగంగా దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి ఇందిరాదత్తు ఆధ్వర్యంలో శ్రీ బాలత్రిపుర సుందరి అమ్మవారి ట్రస్టు, కె.సి.పి సౌజన్యంతో మల్లెపూలు, విద్యుత్ కాంతులతో అలంకరించబడిన పడవలో వైశాఖ శుద్ధ పౌర్ణమి గురువారం రాత్రి పావన కృష్ణానదిపై శ్రీ స్వామి వారి తెప్పోత్సవం నిర్వహించారు. వైశాఖ బహుళ పాడ్యమి ఏడో రోజు శుక్రవారం ఉదయం చూర్ణోత్సవం, వసంతోత్సవం నిర్వహించారు. ఈ నెల 25 రాత్రి గం.8.00 లకు శ్రీ స్వామి వారికి ద్వాదశ సేవలు, ద్వాదశ ఆరగింపులు, శ్రీ పుష్పయాగం, పర్యం కాసనోత్సవము, పవళింపు సేవలు నిర్వహించడం జరుగుతుందని దేవస్థాన కార్యనిర్వహణాధికారి శిరవరపు హేమలత దేవి తెలిపారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - కంచికచర్ల : వేసవి కాలంలో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు ఆర్య వైశ్య సంఘం, వాసవి యువసేన ఆధ్వర్యంలో కంచికచర్ల లో మజ్జిగ పంపిణీ చేశారు. స్థానిక ప్రధాన రహదారి పక్కన పమిడిమర్రి రాజా కాంప్లెక్స్ ఎదురుగా ప్రత్యేక శిబిరంలో ఏప్రిల్ 30వ తేదీ నుండి మజ్జిగ పంపిణీ ప్రారంభించారు. శుక్రవారం 25 వ రోజు 100 లీటర్ల మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి యువసేన, ఆర్య వైశ్య సంఘం నాయకులు జూలూరు విశ్వనాథం, పమిడిమర్రి పవన్, గుండా రాము, దుర్గారావు, కొప్పు ప్రసాద్రి కాంత్, మహేష్ పాల్గొన్నారు.

పంపిణీ చేస్తున్న దృశ్యం

కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు అందించాలి

మాట్లాడుతున్న గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఓట్ల లెక్కింపునకు ఆచార్య నాగార్జునా యూనివర్శిటీలోని వివిధ బ్లాక్‌లలో కౌంటింగ్ హల్స్ ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం. వేణు గోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కలక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపుపై పార్లమెంట్ నియోజకవర్గానికి పోటీలో వున్న అభ్యర్ధులు, వారి ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జూన్ 4వ తేదీన జరుగుతుంద న్నారు. ఆచార్యా నాగార్జునా యూనివర్శిటీలోని ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ కాలేజీ విభాగంలో తాడికొండ, సివిల్ అండ్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో మంగళ గిరి, తెనాలి, ప్రత్తిపాడు, అలాగే ధర్మల్ సైన్స్ ల్యాబ్ (వర్క్ షాప్)లో పొన్నూరు,ఈసిఈ అండ్ ఈఈఈ బ్లాక్‌లో గుంటూరు పశ్చిమ, గుం టూరు తూర్పు నియోజకవర్గానికి సంబంధిం చిన పార్లమెంటు ఓట్ల లెక్కింపునకు ప్రతి నియోజ కవర్గానికి 14 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్, ఈటిపిబిఎస్ ఓట్ల లెక్కింపునకు సెంట్రల్ బ్లాక్‌లో 14 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరి గిందన్నారు. పోటీలో వున్న అభ్యర్ధులు టేబుల్‌కు ఒకరు చొప్పన ఏజెంట్లను నియమించుకోవాలని, మే 30వ తేదీ నాటికి వారి వివరాలు అందిస్తే గుర్తింపు కార్డులు జారీ చేస్తామన్నారు. పోటీలో వున్న అభ్యర్ధితో పాటు ముఖ్య ఏజెంట్ ఒకరు అన్ని నియోజకవర్గాలలో జరుగుతున్న పార్లమెంట్ ఓట్ల కౌంటింగ్‌ను పరిశీలించుకునే అవకాశం వుంటుందన్నారు. పోటీలో వున్న అభ్యర్ధుల సమక్షం లో జూన్ 3వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు గుంటూరు కలెక్టరేట్‌లోని ఈటిపిబిఎస్ ఓట్లతో పాటు, అన్ని నియోజకవర్గాల్లోని గుంటూరు పార్ల మెంట్‌కు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ పెట్టెలు ఆచార్య నాగార్జున యూనివర్శిటీకి తరలించడం జరుగుతుందని, అక్కడ ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచడం జరుగు తుందన్నారు. కౌంటింగ్ రోజు జూన్ 4వ తేదీ అభ్యర్ధులు, వారి ఏజెంట్లు ఉదయం 6 గంటల సమయానికి ఆచార్య నాగార్జున యూనివర్శిటీకి చేరుకుంటే వారి సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌ల సీల్ తీసి పోస్టల్ బ్యాలెట్, ఈవియంల ఓట్ల కౌంటింగ్‌కు సిద్ధం చేస్తామన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అవు తుందన్నారు. కౌంటింగ్ హాల్‌కి వంద మీటర్ల దూరం వరకు మాత్రమే వాహనాలను అనుమతిస్తారని అన్నారు. నిర్దేశించిన ప్రాంతాలలోని వాహనాలు నిలుపుకొని కౌంటింగ్ సెంటర్‌కు రావల్సి వుంటుందన్నారు. సమావేశంలో డిఆర్ఒ పెద్ది రోజా పాల్గొన్నారు.

సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు ఇవ్వాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఖరీఫ్ సీజన్ మొదలవుతున్న తరుణంలో రైతులకు రైతు భరోసా కేంద్రాల నుండి సబ్సిడీపై జీలగ, జనుము, పిల్లిపేసర వంటి పచ్చి రొట్టను అందజేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు అన్నారు. శుక్రవారం ఎంటీఎంసీ పరిధిలోని చిర్రావూరు రైతు భరోసా కేంద్రాన్ని రైతు నాయకులతో కలిసి, సందర్శించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ ముందుగానే ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు తమ పంట పొలాలలో భూమి సారాన్ని పెంపొందించుకునేందుకు, ప్రతి రైతుకు పచ్చిరొట్ట అందజేయాలన్నారు. ఆర్‌బికెల్లో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అందుబాటులో ఉంచాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, రైతు నాయకులు బొప్పన గోపాలరావు, పల్లపాటి సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం తాడేపల్లి మండల అధ్యక్షులు పరిమిశెట్టి శివ నాగేశ్వరరావు పాల్గొన్నారు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-తాడేపల్లి : విద్యుత్ లైన్ల అత్యవసర మరమ్మతుల నిమిత్తం 25వ తేదీ శనివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తాడేపల్లి పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డిఇ అక్కల సత్యనారాయణ, ఎఇ షణ్ముకరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉండవల్లి సెంటర్ కొత్త కాలువ నుండి ఉండవల్లి గుహలు వరకు, హరిజనవాడ, కుమ్మరికుంట , కోస్టల్ బ్యాంకు ఏరియా, అమరారెడ్డి నగర్, కోలా సుబ్బారావు స్ట్రీట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

పోలుకొండలో కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి - గుడివాడ : నందివాడ మండలం పోలుకొండ గ్రామంలో శుక్రవారం రాత్రి పోలీసులు కాటన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ రూరల్ సిఐ కె ఏసుబాబు మాట్లాడుతూ ఎలక్షన్లు జరిగి కౌంటింగ్ దగ్గర పడుతున్న సందర్భంగా పోలుకొండ లో కాటన్ సెర్చ్ ప్రోగ్రాం పోలీస్ సిబ్బంది తో ఇంటింటికి తిరుగుతూ కొత్త వారు ఎవరైనా వచ్చారా అని, అలాగే కొత్త వాహనాలు ఏవైనా లైసెన్స్ లేనివి ఉన్నాయా అని వివిధ కోణాలలో తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎన్ చంటిబాబు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పెయిడ్ హాలిడేస్ బకాయిలు ఇవ్వకుంటే ఆందోళన

ప్రజాశక్తి-గుంటూరు : షిప్ట్ ఆపరేటర్లకు, వాచ్‌మెన్‌లకు 2018 నుండి ఇవ్వాల్సిన పెయిడ్ హాలిడేస్ బకాయిలు ఈనెల 31వ తేదీలోగా చెల్లించాలని, లేనిఎడల ఆందోళనకు పూనుకుంటామని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు స్పష్టం చేశారు. ఈమేరకు యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎపిసిపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్‌కు నోటీసులు అందజేశారు. బకాయిల కోసం అనేసార్లు విజ్ఞప్తి చేసినా కార్మికులకు ఆ సొమ్ము చెల్లించలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బకాయిలు చెల్లించాలని కోరారు. లేని ఎడల 1వ తేదీ తర్వాత ఎప్పుడైనా ఆందోళనకు పూనుకుంటామని పేర్కొన్నారు. నోటీసులు ఇచ్చిన వారిలో యూనియన్ గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.పవన్, జి.నాగరాజు, కోశాధికారి జి.రాంబాబు తదితరులున్నారు.

అక్రమ కట్టడాలకు కేరాఫ్ గన్నవరం

- సిఆర్‌డిఎ నిబంధనలకు తూట్లు పొడుస్తున్న స్థల యజమానులు, బిల్డర్లు
- కాసులకు కక్కుర్తిపడి మిన్నకుంటున్న అధికారులు
- ప్లాట్లుకొని పాట్లుపడుతున్న ప్రజలు

విజయవాడ నగరానికి అతి దగ్గరలో ఉన్న గన్నవరంలో అపార్ట్మెంట్ల నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా సాగుతోంది. సిఆర్‌డిఏ అధికా రుల నుంచి సరైన అనుమతులు తీసుకోకుం డానే నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్ల నిర్మా ణం చేపడుతున్నారు. కొందరైతే అసలు అనుమతులు పొందకుండానే అయిదారు అంతస్తుల అపార్ట్మెంట్ల నిర్మాణం చేస్తున్నారంటే అధికారుల అలసత్వం ఏ మేరకు ఉందో అర్థమవుతుంది. ఒకటి రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని అయిదారు అంతస్తులకు పైగా అక్రమ నిర్మాణాలు సాగిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై అధికారుల దష్టికి తీసుకు వెళ్లినా పట్టించుకున్న దాఖలాలు లేవు. అర కొరగా అధికారులు తనిఖీలు చేసి, యజమానుల నుంచి పైసలు వసూలు చేసి చేతులు దులుపుకుంటున్నారు. అనుమతులు సక్రమంగా లేని కారణంగా ప్లాట్లను కొనుగోలు చేసిన వారు బ్యాంకు రుణాల విషయంలో నానా ఇబ్బందులు పడుతున్నారు.

ప్రజాశక్తి-గన్నవరం

నియోజకవర్గానికి కేంద్ర బిందువుగా ఉన్న గన్నవరంలో అభివద్ధి పనులు గత పది ఏళ్లలో పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. విమానాశ్రయం, జాతీయ రహదారి, ఔటర్ రింగ్ రోడ్డు, వివిధ ప్రైవేటు ఆసుపత్రులు, విద్యాసంస్థలు పారిశ్రామిక కంపెనీలు శరవేగంగా అభివద్ధి చెందడంతో గన్నవరానికి ప్రత్యేకత ఏర్పడింది. వివిధ సాఫ్ట్వేర్ కంపెనీ లు ఇక్కడి నుంచి తమ కార్యకలాపాలు నిర్వ హిస్తున్నడంతో వేలాదిమంది ఉద్యోగులు స్థానికంగా నివాసం ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ అవకాశాన్ని కొందరు తమకు అనుకూలంగా మార్చుకునేందుకు అపార్ట్మెంట్ల నిర్మాణానికి తెర తీశారు. ప్రస్తుతం 50 కి పైగా అపార్ట్మెంట్ల నిర్మాణం జరుగుతోంది. ఇందులో అధిక శాతం అపార్ట్మెంట్లకు సిఆర్‌డిఏ నుంచి పూర్తిస్థాయిలో అనుమతులు లేవని తెలుస్తోంది. తూతూ మంత్రంగా అనుమతులు తీసుకొని, హడావుడిగా అపార్ట్మెంట్ నిర్మాణం చేపట్టి, వాటిని విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. అపార్ట్మెంట్ల నిర్మాణంలో సిఆర్డిఏ అధికారులను సైతం బురిడీ కొట్టించి నిర్మాణాలు సాగిస్తున్నారు. గన్నవరం విద్యా నగర్లో ఇదే మాదిరిగా ఒక అపార్ట్మెంట్ నిర్మా ణం జరిగింది. జి ప్లస్ టు కి అనుమతి తీసు కొని 8 అంతస్తులు నిర్మించారు. 24 అడుగులు ఉన్న రహదారిని 30 అడుగులుగా చూపించి అధికారులను మాయ చేశారు. ఇదే మాదిరిగా జాతీయ రహదారికి అనుకుని ఇటీవల నిర్మించిన మూడంతస్తుల భవనానికి సిఆర్‌డి అనుమతులు లేవు. మరో భవన యజమాని సెలవు దినాల్లో, అర్ధరాత్రి వేళల్లో మూడంతస్తుల భవన నిర్మాణాన్ని పూర్తి చేశాడు. ఏ అపార్ట్మెంట్ చూసినా సిఆర్‌డిఏ నిబంధనలను గాలికి వదిలేసినట్లే కనిపిస్తుంది. రహదారులు సరిగ్గా లేకపోవడం, నిర్మించిన అన్ని అంతస్తులకు అనుమతులు లేకపోవటం, పచ్చదనాన్ని పట్టించుకోకపోవ డం, సిఆర్‌డిఏ అనుమతులను పూర్తిస్థాయి లో పాటించక పోవడం కనిపిస్తున్నాయి.

మధ్యతరగతి ప్రజల ఆశలకు విఘాతం...

సొంతింటి కలలు సాకారం చేసుకోవాలనే మధ్యతరగతి వర్గాల ఆశలకు కొందరు యజమానులు గండ్లుకొడుతున్నారు. అహర్నిశలు శమించి కూడబెట్టుకున్న సొమ్ముతో ప్లాట్లను కొనాలని ముందుకు వస్తే అనుమ తులు లేని ప్లాట్లను వాళ్లకు అంటగట్టి జేబులు నింపుకుంటున్నారు. ప్లాట్లను కొనే సమయం లో యజమానులు, బిల్డర్లు సిఆర్డిఏ అను మతులు ఉన్నాయని మాయమాటలు చెప్పి, తప్పుడు పత్రాలు చూపించి, అడ్వాన్సులు గుంజుకుంటున్నారు. అడ్వాన్సులు చెల్లించిన వారు ప్లాట్ల రిజిస్ట్రేషన్ సమయంలో నానా తంటాలు పడాల్సివస్తోంది. అదేమని ప్రశ్నిస్తే అడ్వాన్స్ తిరిగి ఇవ్వమని, ప్లాట్లను అప్పగించమని యజమానులు తిరగబడుతూ నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అక్రమ నిర్మా ణాలపై యజమానులతో కొనుగోలుదారులు గొడవలు పడుతున్న సంఘటనలు గన్న వరంలో నిత్యం ఏదో ఒక మూల తారస పడుతూనే ఉన్నాయి. కొందరు పోలీస్ స్టేషన్ వరకువెళుతుండగా, మరికొందరు యజమా నులతో ఘర్షణ పడుతున్న వాతావరణ కనిపిస్తుంది. గన్నవరం శివారు ప్రాంతంలో తక్కువ రేట్లకు ప్లాట్లను ఇస్తామని ప్రచారా లను ఊదరగొట్టి ఓ నిర్మాణ సంస్థ ఖాళీ చేతులు చూపించిన వైనం అందరికీ తెలిసిందే. అయిదు ఆరేళ్ల తర్వాత అప్పగించే ప్లాట్లకు కూడా ముందే అడ్వాన్సులు దోచేసుకోవడం తెలిసిందే. కొన్ని నిర్మాణ సంస్థలు బోర్డులు తిప్పడంతో చాలామంది లబోదిబో మంటూ పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతు న్నారు.

పైసలు ఇస్తే పట్టించుకోరా..

గన్నవరం ప్రాంతంలో సీఆర్డీఏ నిబంధ నలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్న అపార్ట్మెంట్లకు పంచాయతీ అధికారి నుంచి పూర్తి సహకారం అందుతుందని విమర్శలు ఉన్నాయి. అనుమతుల సమయంలోనే పంచాయతీ కార్యదర్శిని ప్రసన్నం చేసుకొని యజమానులు అక్రమ నిర్మాణాలకు తెరతీసి నట్లు తెలుస్తోంది. సిఆర్ డి ఏ నిబంధన ప్రకా రం 30 అడుగుల రోడ్డు ఉండాల్సి ఉంది. కానీ 15 లేదా 20 అడుగులు ఉన్నా అనుమతులు ఎలా లభిస్తున్నాయి అనేది ప్రశ్నార్ధకంగా ఉంది. అదే మాదిరిగా యజమానులు సిఆర్‌డిఏకు రిజిస్ట్రేషన్ చేసే స్థలాల పరిరక్షణలోనూ పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.

దృష్టి సారించని సిఆర్‌డిఎ అధికారులు

గన్నవరం ప్రాంతంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సిఆర్‌డి ఏ అధికారులు దష్టి పెట్టిన దాఖలాలు లేవు. అపార్ట్మెంట్లకు అనుమతులు: ఇచ్చే సమయంలోను సిఆర్‌డిఎ అధికారులు నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఏ ప్రాంతంలో అపార్ట్మెంట్ నిర్మాణం జరుగుతుంది, స్థానిక వాతావరణం అనుకూలంగా ఉందా. లేదా, రహదారులు నిబంధన ప్రకారం ఉన్నాయా లేవా అన్న వేమి అధికారులు పట్టించుకోవడం లేదు. బిల్డర్ల దగ్గర నుంచి సొమ్ము వసూలు చేసి అనుమతులు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అనుమతి ఇచ్చిన తర్వాత నిర్మాణ సమయంలో ఏ ఒక్క అధికారి ఒక్క ఆపార్ట్మెంట్ అయినా సందర్శించిన దాఖలాలు లేవు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తూతూ మంత్రంగా తనిఖీలు చేసి జేబులు నింపుకొని వెళ్లిపోతున్నారు. అపార్ట్మెంట్ల అక్రమ నిర్మా ణాలపై జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ప్రజల నుంచి విన్నపాలు అవుతున్నాయి. జిల్లా అధికారుల చర్యలు ఏ విధంగా ఉంటాయో చూడాలి.

బడిబాట

ప్రజాశక్తి - తిరువూరు : విద్యాహక్కు చట్టం ప్రకారం బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ పనులకు పంపవద్దని మండలంలోని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జి.కొత్తూరు, చౌటపల్లి గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించే సౌకర్యాలని వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్, రాం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు

నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం విస్సన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక టీచర్స్ కాలనీలో ప్రేమ వివాహం చేసుకొని అద్దెకు ఉంటున్న నల్లగొండ శాలిని (24) ఈ నెల 20న మృతిచెందింది. మృతురాలి తల్లి వెంపాటి సుజాత తన కూతుర్ని ఆమె భర్త నల్లగొండ శ్రీనివాసరావు (25) హత్య చేశాడని విస్సన్నపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు దర్యాప్తు చేసి శ్రీనివాసరావును అరెస్టు చేశారు. అతనిని విచారించగా కుటుంబ కలహాల వల్ల ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయని, ఇద్దరికీ జరిగిన పెనుగులాటలో ఆమె మెడకు ఉన్న చున్నీ గట్టిగా లాగటంతో మృతిచెందిందని నిందితుడు నేరం ఒప్పుకున్నాడు. దీంతో నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించారు. ఈ మేరకు వివరాలను శుక్రవారం విలేకరుల సమావేశంలో సిఐ అబ్దుల్ నబీ తెలిపారు. సిఐ వెంట విసన్నపేట ఎస్ఐ జి.రామకృష్ణ పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పోలీసులు ఫుడ్ పెట్రోలింగ్, వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవానీపురం సిఐ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్ఐ జగన్మోహన్‌రావు సిబ్బందితో శుక్రవారం భవానీపురం చర్చి సెంటర్, ఊర్మిళానగర్, కబేళా సెంటర్ వరకు ఫుడ్ పెట్రోలింగ్ నిర్వహించారు. అనంతరం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో స్టేషన్ పరిధిలో గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరూ చట్టానికి అతీతులు కారన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

ఫుడ్ పెట్రోలింగ్‌లో భవానీపురం పోలీసులు

డ్రీమర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో

18 పతకాలు కైవసం

పథకాలు కైవసం చేసుకున్న క్రీడాకారులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పాన్ ఇండియా మాస్టర్స్ గేమ్స్ ఫెడరేషన్ వారు ఈ నెల 22, 23 తేదీల్లో సికింద్రాబాద్ జిహెచ్ఎంసి స్విమ్మింగ్ పూల్‌లో నిర్వహించిన ఫస్ట్ ఫెడరేషన్ కప్ నేషనల్ మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు లక్ష్మి, ఆధ్వర్యంలో మహిళ 1, పురుషులు 5 మొత్తం 6 గురు పాల్గొని 18 పతకాలు కైవసం చేసుకున్నట్లు స్విమ్మింగ్ కోచ్ పొట్ట బత్తిన రంగారావు తెలిపారు.

1.పొట్టాబత్తిన లక్ష్మి 55-59 విభాగంలో ఐ ఎం 200మీ గోల్డ్ 1, 200 మీ బటర్‌ఫ్లై గోల్డ్ 1, 100మీ బ్యాక్ స్ట్రోక్ గోల్డ్ 1, 50మీ బటర్‌ఫ్లై గోల్డ్ 1,100మీ బటర్‌ఫ్లై సిల్వర్ 1.

2. గంజి మోహన్ బాబు 70-74 విభాగంలో ఫ్రీ స్టైల్ 200మి రజితం 1, బ్రెస్ట్ స్ట్రోక్100 మీ కాంస్యం 1, ఫ్రీ స్టైల్ రిలే 200మి కాంస్యం 1, ఐ ఎం 200 కాంస్యం 1,
మిక్స్డ్ రిలే 200 మీ కాంస్యం 1.

3.నెల్లిపూడి శ్రీనివాసులు వర్మ 50-54 విభాగంలో 400 ఐ ఎం కాంస్యం 1, 200 బటర్ ఫ్లై కాంస్యం1, 200 బ్రెస్ట్ కాంస్యం1.

4. పోలేపల్లి శ్రీనివాస్(శిల్ప) 55-59 సం విభాగంలో. ఐ ఎం 200 మీ గోల్డ్ 1, బ్రెస్ట్ స్ట్రోక్ 200 మీ కాంస్యం1, బ్యాక్ స్ట్రోక్ 100 మీ కాంస్యం1 .

5. తోగరు వెంకటవినోద్ 35-39 విభాగంలో బ్యాక్ స్ట్రోక్ 50 మీ కాంస్యం1.

6.అంగులూరు సురేంద్ర మోహన్ రావు 65-69 విభాగంలో ఫ్రీస్టైల్ 100 మీ కాంస్యం1 పతకంలు సాధించారు. విజేతలకు డ్రీమర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీమందడపు శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ కలలి నరేష్, టీం మేనేజర్ అన్నంనీడి కళ్యాణ్, పరిణయం రమాదేవి, కుర్ర శ్రీనివాస్, చిట్యాల మోహన్ రావు, అప్పన అయ్యప్ప, కో కన్వీనర్ యలదండి శ్రీనివాసరావు, కష్ణా స్విమర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు డి.ఎస్.పి. మోటపోతుల కిషోర్ బాబు, డా.సామినేని దీపక్ కుమార్, డా. రాము, రాటకొండ శ్రీనివాస్, శ్రీచెరుకూరి రమేష్, అల్లి శ్రీనివాస్, ఇంటర్నేషనల్, నేషనల్ స్విమర్స్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

డేటావాలీతో పీబీ సిద్ధార్థ ఒప్పందం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : పీబీ సిద్ధార్థ కళాశాల డేటా సైన్స్, ఆర్టిసిఫిషల్ ఇంటలిజెన్స్ విభాగం లండన్, యూ.కె.కు చెందిన డేటావాలీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో శుక్రవారం ఒప్పందం కుదుర్చుకున్నట్లు పీబీ సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఒప్పందంతో పీబీ సిద్ధార్థ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ చదివిన విద్యార్థులకు డేటా సైన్స్, కృతిమ మేధస్సులో శిక్షణ ఇచ్చి అనంతరం అర్హులైన వారికి ఉపాధి కల్పిస్తామని డేటావాలీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు చలమలశెట్టి పవన్ తెలిపారు. కళాశాలలో సాంకేతిక సదస్సులు, సాంకేతిక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడంలోనూ పాఠ్య ప్రణాళికలు రూపొందిచడంలోనూ, పరిశోధనలో నూతన కంప్యూటర్ పరిజ్ఞానాన్ని విద్యార్థులు, అధ్యాపకులకు బోధించటంలో సహాయ, సహకారాలు, పీబీ సిద్ధార్థ కళాశాల వివిధ సంస్థలతో కలిసి పనిచేయటానికి తమ తోడ్పాటు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వేమూరి బాబురావు, డీన్ రాజేష్ సి జంపాల, డేటావాలీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కమర్షియల్ డైరెక్టర్ కె.మురళి మోహన్, డేటా సైన్స్, ఆర్టీసిఫిషల్ ఇంటలిజెన్స్ విభాగాధిపతి డాక్టర్ కె.ఉదయశ్రీ, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ టి.ఎస్.రవి కిరణ్, యూ.జి. కంప్యూటర్ సైన్స్ ఉప విభాగాధిపతి కె.సుదీర్ పాల్గొన్నారు.

ఒప్పంద పత్రాలు చూపుతున్న కళాశాల ప్రిన్సిపాల్, తదితరులు

డెత్ క్లెయిమ్‌లు చెల్లింపు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తి ఆర్థిక సంవత్సరం 2024లో 99.17 శాతంగా ఉంది అని సంస్థ ప్రతినిధి కె.ప్రశాంత్ బాబు తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డెత్ క్లెయిమ్‌ను సెటిల్ చేయడానికి తీసుకున్న సగటు టర్నరౌండ్ సమయం కేవలం 1.27 రోజులు అని తెలిపారు. 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి కంపెనీ మొత్తం రూ.1,867 కోట్లు డెత్ క్లెయిమ్‌లుగా చెల్లించిందన్నారు. ఆర్థిక సంవత్సరం 2024 మొదటి త్రైమాసానికి కంపెనీ క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తి 97.94 శాతం, ఆర్థిక సంవత్సరం 2024 రెండో త్రైమాసానికి ఇది 98.14 శాతం. ఉందని అన్నారు .ఆర్థిక సంవత్సరం 2024 మూడవ త్రైమాసానికి ఇది 98.52 శాతం. క్లెయిమ్‌లను పరిష్కరించడంలో కంపెనీ స్థిరత్వాన్ని ఇది ప్రదర్శిస్తుందని తెలిపారు

ఓట్ల లెక్కింపులో నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - తిరువూరు : జూన్ 4న జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పోటీ చేసే అభ్యర్థులు, వారి ఏజెంట్ లు నిబంధనలు తప్పక పాటించాలని తిరువూరు ఆర్డీ వో, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మాధవి కోరారు. స్థానిక ఆర్డివో కార్యాలయంలో శుక్రవారం అభ్యర్థులకు, ఏజెంట్లకు నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు కేంద్రానికి నిర్ణీత సమయానికి ముందుగానే చేరుకోవాలని, గుర్తింపు కార్డులు కలిగిన వారికి మాత్రమే ప్రవేశం ఉంటుందని తెలిపారు. సెల్‌ఫోన్లు, కెమెరాలు ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి తీసుకురావడం నిషిద్ధమని, నిబంధనలు ఉల్లంఘించి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రరకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. సహాయ రిటర్నింగ్ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అత్యుత్తమ ఫలితాలకు నిలయం నారాయణ ఆంగ్లో వేదిక్ స్కూల్

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో నారాయణ ఆంగ్లో వేదిక్ స్కూల్ అత్యుత్తమ ఫలితాలకు నిలయంగా మారిందని పాఠశాల ప్రిన్సిపాల్, కరెస్పాండెంట్‌లు తెలిపారు. చదువు శీర్షికకు వారు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. 2024 పదవ తరగతి ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు. కూనపనేని మనస్వీత 575/600, షేక్ కరిష్మా 569/600, ఎస్ చిన్మయి 560/600 మార్కు లు నందిగామ టౌన్ టాపర్స్‌గా నిలిచారని వివరించారు. పాఠశాల స్థాపించిన నాటి నుండి 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నామని తెలిపారు. సబ్జెక్టు ల వారిగా లెక్కలు 100, తెలుగు 99, ఇంగ్లీషు 96, సైన్స్ 96, హిందీ 92, సోషల్ 99 మార్కులు సాధించారని తెలిపారు. నర్సరీ నుండి పదవ తరగతి వరకు విద్యా బోధన చేస్తున్నామని తెలిపారు.

ప్రత్యేకతలు : స్కూల్ క్యాంపస్ సిసి కెమెరా ల పర్యవేక్షణ ,బ్రాడ్ క్యాస్టింగ్ ద్వారా విద్యా బోధన, సి బి ఎస్ సిలబస్, ఐఐటీ సిలబస్ నందు ప్రత్యేక శిక్షణ, స్కూల్ రేడియో, క్వాలిటీ అటైన్మెంట్ రీట్రీట్ ప్రోగ్రామ్, పీల్డు ట్రీప్స్,ప్లేవే మెథడ్, సజనాత్మక, కల్చరల్ యాక్టివిట్స్, ప్రతి రోజు ప్రార్థన, మెడిటేషన్, యోగా, కాంపిటేటివ్ తరహా ఎగ్జామ్స్,గ్రంథాలయం ద్వారా విద్యార్థులు జనరల్ నాల్జడ్ అందించటం జరుగుతుందని పేర్కొన్నారు.

ఫలితాలతో దూసుకుపోతున్న ఎవిఆర్‌పిఎం విద్యా సంస్థలు

ప్రజాశక్తి- నందిగామ

నందిగామలో ఉత్తమ ఫలితాలతో రామకష్ణ విద్యా సంస్థలు దూసుకెళ్తున్నదని పాఠశాల కరస్పాండెంట్ ఎ. జానకీ దేవి, ప్రెసిడెంట్ వి. సత్యనారాయణ మూర్తి, ప్రధానోపాధ్యాయులు ఎ. దుర్గా భవాని, సెక్రటరీ వివిఎల్ఎన్ పూర్ణేష్ లు పేర్కొన్నారు. వారు ప్రజాశక్తి తో మాట్లాడుతూ క్రమశిక్షణ, అంకిత బావం,పట్టుదల చక్కని విద్య అందిస్తున్నామని తెలిపారు. 48 సంవత్సరాల ప్రస్థానంలో ఎన్నో అద్భుతాలు సాధించామని తెలిపారు. 2023-24విద్యా సంవత్సరము లో తమ పాఠశాల విద్యార్థులు వి జయభేరి మ్రోగించారని తెలిపారు. పదవ తరగతి కే పరిమితం కాకుండా విలువలతో కూడిన విద్యా, ఇంటర్ లో కూడా ప్రదమ,ద్వితీయ స్థానాలలో నిలుస్తూ విద్యార్థులు విజయకేతనం ఎగురు వేశారని తెలిపారు. క్రమశిక్షణ, చక్కని విద్యకు నిదర్శనం తమ పాఠశాల విద్యార్థులు అని పేర్కొన్నారు. ఈ ఏడాది పదవ తరగతి ఫలితాల్లో సాగి హర్షితసాయి 583/600 ప్రదమ స్థానం సాధించారని తెలిపారు. శ్రీరాముల లోకేశ్వరి 579,సముద్రాల జ్యోతిక 577,కోలగట్ల అఖిల త్రివేణి 575,తానూరి అక్షయ574, సిఖాకొల్లి రేవంత్ సాయి 570,వేదుల బియన్. కె. తేజ 567 ఉత్తమ ఫలితాలు సాదించారని తెలిపారు.

ఎవిఆర్ పిఎం స్కూల్

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్థంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.